Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 75 పేజీలు 8 వెల : 5 శనివారం 06 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2లో..

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

ట్యాం బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం

ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు

చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం

## భక్తవత్సలం నా జీవితంలో స్ఫూర్తి

# నింపారు

విజయవాడ: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు- స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీ-చర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ-లో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం.



ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి

జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు

ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు- చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.





2లో..

## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ

పెట్టుబడుల ఆకర్షణకు సహకరించాలని వినతి



2లో..

## నేటి నిమజ్జనం కోసం అర్ధరాత్రి వరకు మెట్రో

మధ్యాహ్నం కల్లా ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం



2లో..

## జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

కూటమి రాకతో జోరుగా రాజధాని పనులు

అమరావతిలో అంతర్జాతీయవిమానాశ్రయం అభివృద్ధి

అరాచకం కావాలా..అభివృద్ధా అన్నది ఆలోచించాలి

చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు మాధవ్

## ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి



2లో..

తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి

ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి

కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు

తానాఊ అలాగే కావాలని కోరుకుంటున్నా

గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు

గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్



2లో..

## సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ



2లో..

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



2లో..

## శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

బస్సులోయలో పడి 15మంది దుర్మరణం

'కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడం వల్ల అక్కడిక్కడే 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు

## తురకపాలెంలో పర్యటించిన వైసిపి బృందం

వరుస మరణాలపై గ్రామస్థులతో ఆరా

కలుషజతనీరు కూడా ఓ కారణమని గుర్తింపు

తక్షణ చర్యలు తీసుకోవాలని అంబటి డిమాండ్



గుంటూరు: రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో 3 నెలల్లో 30 మంది చనిపోయిన వారి కుటుంబాలను వైసీపీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ఒకే లక్షణాలతో ఎక్కువ మరణాలు సంభవించటంతో ఒక్కసారిగా షాక్ అయ్యాను.. జగన్ ఆదేశానుసారం వైసీపీ బృందం వెళ్ళి ఆ గ్రామంలో 15 కుటుంబాలను పరామర్శించాం.. త్రాగు నీటి సమస్యల వల్ల ఇలాంటి పరిస్థితి తలెత్తిందని మా పరిశీలనలో ప్రాథమికంగా తేలింది.. ప్రభుత్వం ఇది కరెక్టా.. కాదా అని తేల్చుకోవాలి అని అంబటి రాంబాబు సూచించారు. ఇక, సంజీవయ్య గుంట అనే ప్రాంతంలో నీరు నిల్వ కావడంతో కలుషితమైతుందని మాజీ మంత్రి రాంబాబు పేర్కొన్నారు. ఆ పాడుబడ్డ గుంట నుంచి నీళ్లను ట్యాంక్ లోకి ఎక్కించారు.. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించలేదు.. మా బృందం వెళు ్తందని తెలుసుకున్న తర్వాత స్థానిక ఎమ్మెల్యే వెళ్ళారు.. గ్రామంలో మంచినీళ్ళు దొరకటం లేదు కానీ మందు మాత్రం విచ్చల విడిగా లభిస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.. బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని అంబటి రాంబాబు ప్రశ్నించారు. యితే, ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే తురకపాలెంలో మరణాలు సంభవించాయని వైసీపీ నేత అంబటి అన్నారు. జనం పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు.. నీరు కలుషితం కావటం వలనే ఇన్ని మరణాలు సంభవించాయి.. అసలు కలుషిత నీటిని ట్యాంకులోకి ఎక్కించిందెవరో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మేము ఈ గ్రామాన్ని పరిశీలించేంత వరకు ప్రభుత్వం మేల్కొనలేదు.. మద్యం బెల్టు షాపులు గ్రామంలో విచ్చలవిడిగా ఉన్నాయి.. మద్యం తాగేవారు ఎక్కువగా చనిపోయారు.. కనీసం కొంతకాలమైనా ప్రభుత్వం మినరల్ వాటర్ ని అందించాలి.. శానిటేషన్ అత్యంత అధ్వాన్నంగా ఉంది.. చనిపోయిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తక్షణం ఆ గ్రామంలోని బెల్టు షాపులను వెంటనే తొలగించాలన్నారు.. ఇక మీదట తురకపాలెంలో ఒక్క ప్రాణం పోయినా సహించేది లేదని మాజీ మంత్రి రాంబాబు చెప్పుకొచ్చారు. అలాగే, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయటం దుర్మార్గం అని మాజీమంత్రి అంబాటి తెలిపారు. చంద్రబాబు తన తాబేదారులకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. తాను అవినీతి చేసినట్టు- కొన్ని మీడియాల్లో వార్తలు రాశారు.. ఆంబోతులకు ఆవులను సరఫరా చేసే బ్యాచ్ మీరు.. నా మీద విజిలెన్స్ విచారణ అంటూ నానా హడావుడి చేస్తున్నారు.

# నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

హైదరాబాద్: వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్ధంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయంలో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్‌అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు



కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ::÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు.

వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ-÷-న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు- తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్ ను మళ్లించనున్నట్లు- చెప్పారు. ఇదిలావుంటే శుక్రవారం కూడా ఖైరతాబాద్ వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. మహాగణపతి దర్శనం నిలిపివేసినప్పటికీ శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గణనాథుడిని దూరం నుంచి చూసేందుకు నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు శనివారం మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

న్యూఢిల్లీ:మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

**బస్సులోయలో పడి 15మంది దుర్మరణం**

కొలంబో: శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 30 మంది ప్రయాణీకులతో వెళుతున్న బస్సు కొండపై నుంచి లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదం వల్ల 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. 16 మంది గాయాలపాలయ్యారని శుక్రవారం పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికి పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. 'కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడం వల్ల అక్కడిక్కడే 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఐదుగురు చిన్నారులతో సహా 16 మంది గాయాలపాలయ్యారని తెలిపారు. డ్రైవర్ బస్సును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి మరొక వాహనాన్ని ఢీకొనడంతో కొండపై నుండి బోల్తాపడి లోయలోకి పడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. లోయలో పడిన బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక మీడియా వెల్డించింది.

# ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.



# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

విజయవాడ: జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం దొరుకుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ-తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో కూడా చెబితే సూచనలు స్వీకరిస్తాం. ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను,



వారి ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటి, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు-ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు- అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం

ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్ర్య కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి

హైదరాబాద్: తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ-మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్భంద విద్య అందిందా అని సీఎం



ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.

గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య

అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.

చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే

ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ

**తెలంగాణలో మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి**

హైదరాబాద్:జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది.

తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు- చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు-, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు- చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# కార్మికుల హక్కులు కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి - సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 5 శుక్రవారం ఈనెల 13న కర్నూలు నందు జరుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.**
**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి.**



**నందవరం:ఉత్తేజిత న్యూస్**

భారతదేశంలో వివిధ ప్రభుత్వ ,ప్రైవేట్ రంగాలలో పనిచేసే కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన నందవరం బస్టాండ్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష యూనియన్ నాయకులు ఉరుకుందు అధ్యక్షతన నిర్వహించిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, సాధారణ, మధ్యతరగతి కుటుంబాలను పట్టించుకోకుండా ప్రజలపై వివిధ రకాల పన్నుల రూపేణ అధిక భారాలను మోపుతున్నారన్నారు , దేశంలో కార్పొరేట్ రంగ శక్తులను పెంచి పోషిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల తమ మొండి వైఖరి విధానాలకు స్వస్తి పలకాలని అని పేర్కొన్నారు. కార్మికులకు ప్రస్తుతం మార్కెట్ ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత , ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే ఈపిఎఫ్, ఈఎస్ఐ, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల సమస్యలను పరిష్కారానికి మనమంతా ఐక్యంగా పోరాటం తద్యమన్నారు. అనంతరం ఎమ్మిగనూరు తాలూకా సిఐటి కార్యదర్శి రాముడు మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహిస్తున్న అంగన్వాడి జిల్లా మహాసభలను ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మికులంతా ఏకం కావాలని, అంతేకాకుండా మనమంతా ఒకే తాటి మీద నడుస్తూ ప్రభుత్వము స్పందించి మన సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తే తప్ప ప్రభుత్వము మన సమస్యలను పరిష్కరించదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, తాలూకా బాధ్యులు రాముడు ల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా ఉరుకుందు (ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ), కమిటీ మెంబర్స్ గా పద్మ (అంగన్వాడి), పుణ్యవతి (ఆశా), భాగ్యమ్మ (అంగన్వాడి), మంజుల (ఆశా), ఆనందు (పంచాయతీరాజ్), కోదండ (వీఆర్ఏ), శారద (ఆశా), తులసమ్మ (అంగన్వాడి), భాష (ఏపీ ఎస్ఎస్ఏ), హేమలత (అంగన్వాడి), లక్ష్మీదేవి (వి ఆర్ ఏ)లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, తాలూకా బాధ్యులు రాముడు, అంగనవాడి వర్కర్స్, ఆయాలు, ఆశా వర్కర్స్, పంచాయతీ కార్మికులు, సమగ్ర శిక్ష, మధ్యాహ్నం భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ భవన నిర్మాణ మరియు దళిత బహుజన జేఏసీ కమిటీ ఎన్నిక

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 5 శుక్రవారం**




నిన్నటి రోజున దళిత సంఘ నాయకులు మల్లికార్జున హోటల్ నందు బాబా సాహెబ్ లిఅంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ మరియు దళిత బహుజన జేఏసీ ఎన్నికకు పిలుపుమేరకు ఈరోజు ఎమ్మిగనూరు పట్టణం మల్లిఖార్జున హోటల్ నందు వివిధ దళిత ప్రజా సంఘ నాయకులు సమావేశమై ఘనంగా అంబేద్కర్ భవన నిర్మాణ మరియు దళిత బహుజన జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. లిఈ కమిటీలో కమిటీ చైర్మన్ గద్దం నాగేంద్ర, వైస్ ఛైర్మన్ సుమాల చార్లెస్, ప్రధాన కార్యదర్శిగ మద్దెల సిద్ధరాముడు, కమిటీ కన్వీనర్ మాల నరసప్ప, సోషల్ మీడియా కన్వీనర్ ప్రసన్న మరియు కమిటీ గౌరవాధ్యక్షుడుగా రామతీర్థం అమ్రేష్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో 2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పట్టణం లోని ఎద్దుల మార్కెట్ సమీపంలో లిసర్వేనెంబర్స్ 251/1, 251/3 లో విస్తీర్ణం 1.60 ఎకరముల స్థలాన్ని కేటాయించడం జరిగింది, కేటాయించి నేటికి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న భవన నిర్మాణం ఇంతవరకు జరగకపోవడం చాలా లిసిగ్గుచేటు అన్నారు ప్రతి సంవత్సరం దళిత సంక్షేమానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వేల కోట్ల నిధులు మంజూరు చేశామని లెక్కలు చూపుతున్నారు గాని అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు, లిఖచ్చితంగా యువ జెఏసి రాబోయే రోజుల్లో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎమ్మిగనూరు పట్టణంలో నెలకొన్న అంబేద్కర్ భవన నిర్మాణ సమస్యను లేవనెత్తి వేలాది ఎస్సీ ప్రజలను సమీకృతం చేసి, ఉద్యమ పోరాటాలు చేసి, భవన నిర్మాణానికి బడ్జెట్ కేటాయించే విధంగా పోరాటం చేస్తామని అందుకు ప్రతి ఒక్క దళిత బహుజన సంఘ నాయకులు ప్రజలు మాకు సహకరించాలని కోరారు ఇప్పుడు ఏర్పాటు చేసిన జేఏసీ రాబోయే రోజుల్లో లిరాష్ట్ర, దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు, దళిత బహుజన సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు సామేలు, మాల మానాడు ఎమ్మిగనూరు ఇన్చార్జి గద్దం హుసేని, ఎమ్మిగనూరు బీఎస్పీ నాయకులు ఆంద్రి బంగారప్ప, మైనారిటీ నాయకులు షబ్బీర్ భాష, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు దేవపుత్ర, మల్ల యోధుల మాల మహానాడు నాయకులు లక్ష్మన్న, తాళ్లపల్లి మాల మహానాడు వర్గం శివ, బిఎస్ఎస్ నాయకులు రవిచంద్ర , ఎమ్మార్పీఎస్ నాయకులు జాలవడి భీమన్న, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అందని ఉపాధి హామీ వేతనాలు ...!

**ఉపాధి శ్రామికులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు**

**పట్టించుకోని ఉన్నతాధికారులు**

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

సెప్టెంబర్ 5 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు వేతనాలు అందక ఆకలి బాధలు తప్పడం లేదు. వేసవికాలంలో ప్రజలకు వలసలనివారించడం కోసం ఉపాధి పనులు నిర్వహిస్తారు. అయితే వేతనం సక్రమంగా చెల్లించకపోవడంతో ఉపాధి హామీ శ్రామికులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. సి.బెళగల్ మండల వ్యాప్తంగా మే 30 నుంచి జూన్ వరకు ఉపాధి వేతన దారులకు నాలుగు వారాలకు 89,520 మంది ఉపాధి హామీ శ్రామికులకుగాను 2,74,82,806 రూపాయలు వేతన దారుల ఖాతాల్లో జమ కావాల్సింది. గ్రామాల్లో అధిక వర్షభావ పరిస్థితుల మూలంగా వ్యవసాయ పనులు కూడా అరకు రాగానే దొరుకుతున్నాయి. ఉపాధి పనులు చేసి మూడు నెలల అయినా కూడా వేతనాలు అందడం లేదు. దీంతో ఉపాధి శ్రామికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషణకు ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఉపాధి పథకం కిందనైన పనులు చేసి కడుపు నింపుదాము అనుకుంటే మూడు నెలలుగా చేసిన పనులకు సంబంధించి వేతనాలను ప్రభుత్వం నిలిపివేసింది. నెలలు తరబడి ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడంతో తాము కుటుంబాలని ఎలా పోషించుకోవాలంటూ ఉపాధి శ్రామికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఉపాధి శ్రామికులు కోరుతున్నారు.

**ఉపాధి పనులపై తగ్గుతున్న ఆసక్తి:**

ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు సంబంధించిన వేతనాలను సకాలంలో ఉపాధి శ్రామికుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయకపోవడంతో రోజురోజుకీ ఉపాధి పనుల పట్ల ఆసక్తి తగ్గిపోతుంది. ఒక్కో శ్రామికునికినాలుగు నుంచి ఆరు వారాల దాకా చేసిన పనులకు సంబంధించిన వేతనాలు రావాల్సింది. చేసిన పనులకు సంబంధించి వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో చాలామంది ఉపాధి శ్రామికులు ఉపాధి పనులకు వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం మండలంలో ఎక్కడ కూడా ఉపాధి పనులు జరగడం లేదు.



**మూడు నెలలుగా వేతనాలు రాలేదు: మధు మోహన్ ఉపాధి శ్రామికుడు**

మూడు నెలలుగా ఉపాధి పనులకు సంబంధించి వేతనాలు రావడం లేదు. దీంతో ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. కుటుంబ పోషణ భారంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి వేతనాలు మంజూరు చేసి ఉపాధి శ్రామికులను ఆదుకోవాలని తెలిపారు.

**బిల్లులు పంపాం: రాణెమ్మ ఎంపీడీఓ సి.బెళగల్**

మూడు నెలల సంబంధించిన వేతనాలు పెండింగ్లో ఉన్న విషయం వాస్తవమే. ఉపాధి ప్రేమికులు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వానికి పంపాం. ఉపాధి శ్రామికుల సంబంధించిన సమస్యలను జిల్లా అధికార దృష్టికి తీసుకెళ్తాం. త్వరలో ఉపాధి హామీ శ్రామికుల ఖాతాలలో వేతనాలు జమవుతాయని ఉన్నతాధికారులు చెప్పారు.

మధుమోహన్ ఉపాధి శ్రామికుడు.
ఎంపీడీఓ రాణెమ్మ.

# ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైనది: ప్రిన్సిపాల్ చింతలయ్య

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, ఆదర్శవంతమైనదని సి.బెళగల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలయ్య అన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఐఐటి,నీట్ అకాడమీ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని తెలిపారు. ఐఐటి, మెడికల్ అకాడమీలో 35 సంవత్సరాల అనుభవంతో 150 మంది డాక్టర్లను మరియు 150 మంది ఇంజనీర్లను తయారు చేసిన ఘనత రామసుబ్బారెడ్డిదని తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, సమాజంలో ఉపాధ్యాయునికున్న గౌరవం మరేవృత్తికి లేదని తెలిపారు. సమాజంలో మంచి చెడులను నేర్పించేది ఒక్క ఉపాధ్యాయుడేని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ చింతలయ్య, పిడి రఘు, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్యామరాజ్, రవి ,వెంకటేశ్వర్లు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 5 శుక్రవారం పట్టణంలో ఘనంగా మిలాద్ నబి వేడుకలు మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జామియా మసీదు, ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీదు, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీ దు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముస్లిం సోదరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 5 శుక్రవారం ఘనంగా ముదినబి వేడుకలు పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జామియా మసీదు, ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీదు, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీ దు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముస్లిం సోదరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ప్రెసిడెంట్ కాసిం బేగ్ సాబీర్ అల్లావుద్దీన్ సయ్యద్ చాంద్ ఇబ్రహీం జామియా మసీద్ మౌలానా మహబూబ్ జిలాని . మౌలానా సైదుల్లా సాబ్ మౌలానా అబ్దుల్ హమీద్ సాబ్ పాల్గొన్నారు

## విశ్వమాత మదర్ తెరిసా గారి 28వ వర్ధంతికీ ఘన నివాళులు అర్పించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**



సెప్టెంబర్ 5 శుక్రవారం టౌన్ నందు ఉన్న విశ్వమాత మదర్ తెరిసా గారి విగ్రహానికి 28వ వర్ధంతి సందర్భంగా విశ్వమాత మదర్ తెరిసా గారి విగ్రహానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు మాదిగ అమ్మ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది అదేవిధంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రహం అలియాస్ నల్లన్న మాదిగ గారు మాట్లాడుతూమదర్ తెరిసా, 20వ శతాబ్దపు గొప్ప మానవతావాదులలో ఒకరు, అల్బేనియన్-ఇండియన్ రోమన్ కాథలిక్ సన్యాసిని మరియు మిషనరీస్ ఆఫ్ ఛారిటీ స్థాపకురాలు. ఆమె 1910 ఆగష్టు 26న స్కోప్జేలో జన్మించింది, 18 ఏళ్ల వయసులో సన్యాసినిగా మారి, భారతదేశంలో తన జీవితాన్ని పేదలకు సేవ చేయడానికి అంకితం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పేదలు, రోగులు మరియు అనాథలకు సేవ చేసి, 1979లో నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంది.

జీవితం మరియు సేవ:

**తొలి జీవితం:**

ఆమె అసలు పేరు అగ్నెస్ బొజాక్షియు. దేవుని పిలుపును అనుసరించి, మతపరమైన జీవితం గడపడానికి 18 ఏళ్ల వయసులో ఇంటిని విడిచిపెట్టింది. అని మాట్లాడారు అదేవిధంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప మాదిగ మాట్లాడుతూ

మిషనరీస్ ఆఫ్ ఛారిటీ స్థాపన:

1950లో, ఆమె కోల్‌కతాలో మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా పేదలు, అనారోగ్యంతో ఉన్నవారు మరియు నిస్సహాయులకు సేవ చేయడానికి అంకితమైన ఒక రోమన్ కాథలిక్ సంస్థ.

**మానవతావాద సేవ:**

ఆమె పేదలు, రోగులు మరియు నిస్సహాయుల పట్ల చూపిన నిస్వార్థ సేవలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. అని మాట్లాడారు అదేవిధంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి నడిగేరి నాగరాజు మాదిగ మాట్లాడుతూ విశ్వమాత మదర్ తెరిసా పొందిన

**అవార్డులు:**

తన సేవా కార్యక్రమాలకు గాను, మదర్ తెరిసాకు పోప్ జాన్ %శశ×××% శాంతి బహుమతి (1971) మరియు నెహ్రూ బహుమతి (1972)తో సహా అనేక అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి.

మరణం మరియు గుర్తింపు:

**మదర్ తెరిసా 1997 సెప్టెంబర్ 5న మరణించింది.**

2016లో, ఆమెను రోమన్ కాథలిక్ చర్చి "సెయింట్"గా ప్రకటించింది. అని మాట్లాడారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శవల సత్యానందం మాదిగ మాట్లాడుతూ ప్రపంచంలో మదర్ తెరిసా గారి సేవలు గణనీయమని కొనియాడారు ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూర్ టౌన్ ఇన్చార్జి కదిరి కోట రాజ్ కుమార్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు శవాల భాస్కర్ గంధాలము తాయన్న పాల్గొన్నారు

## ఎమ్మిగనూరులో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 5**



శుక్రవారం పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జామియా మసీదు, ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీదు, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీ దు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముస్లిం సోదరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. జామియా కమిటీ సభ్యులు జామియా మసీద్ మౌలానా మహబూబ్ జిలాని సాబ్. మౌలానా హైరుల్లసాబ్ . మౌలానా అబ్దుల్ హమీద్ సాబ్. మౌలానా హనీఫ్ సాబ్. మౌలానా రోషన్ సాబ్ పాల్గొన్నారు

ఉత్తేజిత దినపత్రిక



# టిడిపిలో అన్ని వర్గాలకు ఆదరణ లభిస్తుంది : పాణ్యం ఎమ్మెల్యే



పాణ్యం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన: జి నాగ ముని నూతన ఎడ్యుకే షన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చ ర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జె.నాగముని

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్5**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఏ ఇతర పార్టీలు సాటి రావని శుక్రవారం నూతనంగా ఎడ్యుకే షన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చ ర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి నాగముని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతు తెలుగుదేశం పార్టీలో అన్ని వర్గాలకు ఆదరణ లభిస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 11 కార్పొరే షన్లకు డైరెక్టర్లను నియామకంలో భాగంగా ఉమ్మడి కర్నూల్ జిల్లాకు కీలకమైన కార్పొరే షన్లలో తెలుగుదేశం పార్టీ నమ్ముకున ప్రతి ఒక్క టిడిపికి టిడిపి నాయకుల, కార్యకర్తలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించినందుకు అత్యంత ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యముగా పాణ్యం నియోజకవర్గానికి చెందిన జె. నాగమునికి నూతనంగా ఎడ్యుకే షన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చ ర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జి నాగముని మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల మరియు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మంద్రా శివానందరెడ్డి మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సూచనలతో నాకు అప్పచెప్పిన బాధ్యతలను తూచా తప్పకుండా నెరవేరుస్తానని పాణ్యం ఎమ్మెల్యేకు తెలియజేయడం జరిగింది.కాబట్టి తెలుగుదేశం పార్టీని గతం కన్నా అత్యంత ఉత్సాహంగా నా వంతు కృషి చేస్తాను సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు అహర్నిశలు కృషి చేస్తానని మీడియాతో పేర్కొన్నారు.

# తప్పెట సుబ్బమ్మకు నివాళ్లు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్5**




నందికొట్కూరు పట్టణం ఏబీఏ మ్ పాలెం కు చెందినటీడీపీ సీనియర్ నాయకుడు ఆంజనేయులు తల్లి తప్పేట సుబ్బమ్మ (90) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సున్నంపల్లి శ్రీనివాసులు,యూనిట్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి,కౌన్సిలర్ చిన్న రాజు, నిమ్మకాయల మోహన్, కళాఖర్, మహేష్, తదితరులు ఉన్నారు.

# జనసేన పాట రాయడం హ ర్షనీయం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 5**





ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పగిడ్యాల లో జనసేన అభిమాని. పగడం చిన్న శేషన్న పవన్ కళ్యాణ్ పై పాట రాశారు. శుక్రవారం నందికొట్కూరు జనసేన సమన్వయ కర్త రామిరెడ్డి పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ శేషన్న పవన్ కళ్యాణ్ పై అభిమానంతో పాటరాయడం హర్షించదగ్గ విషయమన్నారు. శేషన్నను గేయ రచయితగా చిత్ర పరిశ్రమకు పరిచయం చేస్తానని హామీ ఇచ్చారు. శేషన్న మాట్లాడుతూ గేయ రచయిత తనను ఆదరించాలని కోరారు.
కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు బాలరాజు, కర్నాటి మల్లికార్జున, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

# ఎస్‌బిఐ నివేదికలో అంచనా

న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు.
జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రి-టైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మొత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.

# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి



ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాధ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్దివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే
ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూములు కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

# ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు





71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

హైదరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా



సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నష్టాలు వచ్చినా అన్నింటిని
భరించుకుంటూ
ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీ-లోని ప్రతీ ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశాము. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.









# జలుబు, ఫ్లూ తగ్గించే.. యోగాసనాలు ఇవే..!









వానాకాలం అంటే చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. అయితే, వర్షాకాలం వ్యాధుల కాలం అంటుంటారు. ఈ సీజన్‌లో అనారోగ్యాలూ ఎక్కువగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతుంటారు. నిజానికి, ఈ కాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో అనారోగ్యాల ఎక్కువగా ఎటాక్ చేస్తూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం పొందడానికి హెర్బల్ డ్రింక్స్ తీసుకోవడం, ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన పీల్చడం, సూప్స్ తాగడం వంటి ఇంటి చిట్కాలను ఫాలో అవుతూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి త్వరగా బయటపడటానికి యోగాసనాలు ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. బాలాసనం వేయడానికి ముందుగా చాప మీద మోకాళ్లపై కూర్చోవాలి. ఆ తర్వాత పాదాలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. దీన్ని వజ్రాసనం అంటారు. తరువాత నుదురు భాగం నేలకు తగిలేలా ముందుకు వంగాలి. తర్వాత రెండు చేతులను ముందుకు పూర్తిగా చాపాలి. అలా ఉండి నెమ్మదిగా శ్వాస తీసుకోవడం, వదలడం చేయాలి. శరీరాన్ని పూర్తిగా విశ్రాంతి తీసుకోనివ్వాలి. శ్వాస మీద ఏకాగ్రత పెట్టి, శరీరం, మనస్సు ఫ్రీ చేసుకోవాలి. ఈ భంగిమలో కనీసం 30 సెకన్ల పాటు ఉండాలి.

ఉష్ట్రాసనం.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా.. మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. కనీసం 20 క్షణాలు ఉండగలిగితే మంచిది. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి. హలాసనం.. హలాసనం వేయడానికి ముందుగా మ్యాట్‌పై పడుకుని నేలపై చేతులను సమాంతరంగా చాపాలి. ఇప్పుడు నడుము కింది భాగాన్ని మెల్లిగా పైకి లేపుతూ తలకు పై భాగంలో కాళ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. ఈ భంగిమలో కనీసం 10 సెకన్లు ఉండి.. సాధారణ స్థితికి రండి. భుజంగాసనం.. భుజంగాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకొని శరీరం మొత్తాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. రెండు పాదాల వేళ్లు, మడమలు తాకేలా చూసుకోవాలి. అరచేతులను ఛాతీ పక్కలకు తీసుకొచ్చి, నేలకు ఆనించాలి. శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా తల, ఛాతీని పైకి లేపాలి. మోచేతులు నేలకు ఆని ఉండేలా చూసుకోవాలి. కొద్దిసేపయ్యాక శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి.

# ఫ్రెండ్స్‌లా ఎలా ఉండాలో చెప్పిన అత్తలు..!

చాలామంది అత్తాకోడళ్ల మధ్య.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. కోడలు తన కొడుకును ఎక్కడ కొంగున కట్టేసుకుంటుందనే భయం అత్తది, అత్తగా తనపై పెత్తనం చెలాయిస్తుందన్న ఆందోళన కోడలిది. వీళ్లిద్దరి మధ్య ఎప్పుడూ కోల్డ్ వార్ జరుగుతూనే ఉంటుంది. కొందరి ఇళ్లల్లో ఈ ఇద్దరి మధ్య పెద్ద.. పెద్ద యుద్ధాలే జరిగిపోతాయ్. కష్టమైన, క్లిష్టమైన కోడళ్లతో ఎలా మెలగాలో.. అత్తలు మనతో పంచుకున్నారు.

వేరేగా ఉండమన్నా.. నా కొడుకుది లవ్ మ్యారేజ్. అతను వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు.. కాబట్టి మా సిద్ధాంతాలు, సంస్కృతులు చాలా భిన్నంగా ఉంటాయి. నేను, నా కొడలిని కూతురుగానే భావించాను.. ఎందుకంటే నాకు ఇద్దరు కొడుకులు, నాకు అమ్మాయిలు లేరు. మా ఇంటికి ఒక అమ్మాయి రావడం చాలా సంతోషంగా అనిపించింది. కానీ నాకు స్వార్థపూరిత, ఇమ్‌మెచ్యూర్ కోడలు దొరికిందని కొన్ని రోజుల్లోనే అర్థమైంది. తన చాలా తప్పులు చేసేది, అవి తప్పులని మా అబ్బాయికి కూడా తెలుసు. కానీ, తనను ఏమి అనేవాడు కాదు. ఒక రోజు నాకు, మా కోడలికి పెద్ద గొడవ జరిగింది. ఆ గొడవ ఎంతకు దారి తీసిందంటే.. మా అబ్బాయిని వేరేగా ఉండమని చెప్పేంతగా. తనను వేరే కాపురం వెళ్లమనడం చాలా బాధగా అనిపించింది. కానీ ఇది ఒక్కటే మార్గం. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచాయి. మా అబ్బాయి పెళ్లి అయ్యి 7 ఏళ్లు అయింది. ఇప్పుడు మేము చాలా ఫ్రెండ్లీగా ఉంటున్నాం.

టిట్ ఫర్ టాట్.. మొదట్లో నా కోడలు, నేను చాలా ఫ్రెండ్లీగా ఉండేవాళ్లం. తను నాతో చాలా మంచిగా ప్రవర్తించేది.. రాను రాను తన అసలు రంగు





చూపించడం మొదలుపెట్టింది. మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు.. దీంతో నేను తను ఎలా యాక్ట్ చేస్తుందో, నేను అలాగే నటించడం స్టార్ట్ చేసేతత. రెండు వారాల తర్వాతా.. తను తిరిగి ట్రాక్‌లోకి వచ్చింది

మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు..


కూతురిలా చూసుకోవాలి.. కోడలితో అంత ఈజీ కాదని నా ఫ్రెండ్స్ నన్ను హెచ్చరించే వాళ్లు. కానీ, నేను కోడలితో చాలా సంతోషంగా ఉన్నాను. నా కోడలిని నేను కూతురిలా చూసుకుంటా, తను కూడా నాతో ఫ్రెండ్లీగా ఉంటుంది. తను మాతో చాలా హ్యాపీగా ఉంటుంది. చిన్నచిన్న తగాదాలను, సమస్యలను వెంటనే పరిష్కరిస్తుంది. ఇంటి ఆనందానికి సంబంధించిన అంశాలను చూసుకుంటుంది.

తప్పుగా అర్థం చేసుకున్నా.. నా కోడలు ఇంటికి వచ్చిన తర్వాత మా అమ్మాయి, నా భర్త, మా మామగారు కూడా తన పార్టీకి మారిపోయారు. ఆమె ఏమి చేసినా తెగ పొగిడేవారు, తన వంటను ఎంతో మెచ్చుకునేవారు.. నా వంట కంటే కూడా బాగుందని పొగడ్తలతో ముంచేసేవారు. నాక చాలా అసూయగా అనిపించింది. రెండుమూడేళ్లు నేను ఆమెను అసహ్యించుకున్నాను. ఆ తర్వాత.. నా తప్పు నాకు తెలిసొచ్చింది. నేను ఆమెతో పోటీ పడటం మానేయాలని నిర్ణయించుకున్నాను. ఈ మార్పు మా బంధాన్ని బలపరిచింది. నా ఒత్తిడి దూరం అయ్యింది, నేను రిలాక్స్ అయ్యాను. ఇప్పుడు మేమిద్దరం తల్లీకూతుర్లులా మారిపోయాం.

కౌన్సెలింగ్ వెళ్లాం.. మొదట్లో నాకు, నా కోడలికి అంతగా పడేది కాదు. నాకు ఇంట్లో నెగిటివిటీ ఉండటం ఇష్టం ఉండదు. నేను సమస్య పరిష్కారం కోసం గూగుల్ చేశాను. నేను ఆమెతో కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. దీనికి ఆమె కూడా ఒప్పుకుంది. మేమిద్దరం కలిసి కౌన్సెలింగ్ సెషన్‌లకు వెళ్లాం. ఇప్పుడు మా మధ్య బంధం చాలా అందంగా మారింది. మా మధ్య అపార్థాలు తొలగాయి. ఇప్పుడు నేను, నా కోడలు చాలా హ్యాపీగా ఉంటున్నాం.

# నానబెట్టి తింటే సమస్యలు దూరం

డ్రైఫ్రూట్స్ తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని అందరికీ తెలుసు. డ్రైఫ్రూట్స్ తినడం వల్ల కలిగే బెనిఫిట్స్‌తో వాటిని









తీసుకుంటారు. ఫిగ్స్‌ని తీసుకోవడం వల్ల చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ పండ్లలో మనకి అవసమయ్యే ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. అవేంటంటే..


సంతానోత్పత్తి.. ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యల్ని దూరం చేయడంలో అంజీర్ పండ్లు హెల్ప్ చేస్తాయి. ఇందులో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల హార్మోన్ల మార్పులకి చాలా మంచిది.

మలబద్ధకం.. మలబద్ధకం నుంచి రిలీఫ్ పొందడంలో ఫిగ్స్ హెల్ప్ చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లని తీసుకుని ఆ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది. ఫిగ్స్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అంతే కాదు, వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం కూడా దూరమవుతుంది.

షుగర్ కంట్రోల్.. అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

చర్మానికి మంచిది.. అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే తిని, ఆ నీటిని తాగితే బాడీలోని టాక్సిన్స్ దూరమవుతాయి. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. మన చర్మ సమస్యల్ని చాలా వరకూ దూరం చేస్తుంది. దీంతో మీ అందం పెరుగుతుంది. బరువు తగ్గడానికి.. చాలా మంది బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారు ఈ పండ్లని తినడం మంచిది. ఫైబర్ పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లని తినడం వల్ల బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. అయితే, సరైన మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం కూడా ఉంది.

# కాఫీ ఇలా తాగితే బరువు తగ్గుతారట..










బరువు తగ్గడానికి చాలామంది ట్రై చేస్తారు. కానీ, హెల్దీ వేలో ఉంటే ఇంకా బావుంటుంది. అలాంటి ఓ హెల్దీ వెయిట్‌లాస్ డ్రింక్ చూద్దాం.బటర్ కాఫీ, బుల్లెట్ ప్రూఫ్ కాఫీలు. వెయిట్‌లాస్ డ్రింక్స్‌లో ఇవి ఒకటి. ఇలాంటి డ్రింక్స్ మీరు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలాంటి డ్రింక్స్‌లోబ్రకోలీ కాఫీ కూడా ఒకటి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారట. మరి ఇది ఎలా తయారుచేస్తారు..


బ్రకోలీలో పోషకాలు.. బ్రకోలీలో ఫైబర్, విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో పీచుపదార్థం బాడీలోని కొవ్వుని కరిగించి బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిని కాఫీ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, పొటాషియం, కార్బోహైడ్రేట్స్, ఫైబర్స్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్‌లు ఉంటాయి. బెనిఫిట్స్..

బ్రోకలీలోని కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలని తగ్గించి మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో ఉండే యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌ని తగ్గిస్తుంది. బ్రకోలీని గుండె జబ్బులు, క్యాన్సర్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

# ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా..?







ప్రపంచ జనాభాతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెల్‌ఫోన్‌ల సంఖ్యే ఎక్కువంట. అంతలా పెరిగిపోయింది ఫోన్ వాడకం. ఫోన్ వచ్చిన కొత్తలో.. కేవలం మాట్లాడుకోవడం కోసమే వాడేవారు. మరి ఇప్పుడు.. బ్యాంక్ లవాదేవీలు, షాపింగ్, సినిమాలు చూడటం, ఫోటోలు, వీడియోలు తీయడం ఇలా దాదాపు అన్ని పనులు ఫోన్‌తోనే జరిగిపోతున్నాయి. అయితే చాలామందికి ఫోన్ వాడకంలో కంట్రోల్‌లో ఉండదు. పొద్దున లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకూ ఫోన్ వాడుతూనే ఉంటారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్నవారితో అవసరమే ఉండదు. అసలు చుట్టూ ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు. ఇలా విచ్చలవిడిగా ఫోన్ వాడితే.. అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కళ్లు అలసిపోతాయ్.. ఫోన్ ముందేసుకుని.. గంటల గంటలు గడిపేతే.. కళ్లు అలసిపోతాయ్. అదే పనిగా డిజిటల్ స్క్రీన్ చూడటం వల్ల కళ్లు పొడిబారడం, అస్పష్టమైన దృష్టి, తలనొప్పి, అలసట వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఫోన్ అతిగా వాడితే.. దృష్టి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఫోన్ పక్కన పెట్టుకుని పడుకుంటున్నారా.. అయితే వెరీ రిస్క్..

నిద్రలేమి.. ఫోన్ అతిగా వాడితే.. నిద్రలేమి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. నిద్రలేమి అనేక తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది.

మెడ, వెన్నునొప్పి..రోజంతా ఫోన్ వాడితే.. మెడ, వెన్నెముక ఎక్కువ సేపు వంగే ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వెన్నెముక సమస్యలతో పాటు మెడ, వెన్నునొప్పికి కారణమవుతుంది.

సెల్‌ఫోన్ ఎల్బో.. చేతిలో సెల్‌ఫోన్‌ను వాడుతుంటే సెల్‌ఫోన్ ఎల్బో వచ్చే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ మాట్లాడేటప్పుడు చేతిని మలుస్తూ ఉంటారు. ఎక్కువగా వాడినప్పుడు కూడా చేతిని ఒకే కోణంలో ఉంచుతుంటారు. దీని వల్ల మోచేయి దగ్గర ఉండే అల్నార్ నరం ఒత్తిడికి గురౌతుంది. దీంతో చేతికి తిమ్మిర్లు వస్తుంటాయి. మణికట్టు నుంచి మొదలు మోచేయి వరకూ నరం నొప్పి వస్తుంది. దీని నుంచి తప్పించుకోవాలంటే ఫోన్ మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం ఒకే చేతితో పట్టుకోకూడదు.

వేళ్ల నొప్పి.. ఫోన్‌లో ఎక్కువసేపు టైప్ చేయడం, స్వైప్ చేయడం, పట్టుకోవడం వల్ల మన మణికట్టు, వేళ్లు, బొటనవేళ్లలో స్నాయువు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ వంటి రిపీట్ స్ట్రెయిన్ ఇంజరీస్ ఏర్పడవచ్చు.

మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది.. పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి ఫోన్‌లో వెతుకుతూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, (తప్పిపోతాననే భయం) వంటి సమస్యలు ఎదురవుతాయి. మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం, నిరంతరం ప్లగ్ ఇన్ చేయడం మన మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.




## జగన్, నవరత్నాల ఫొటోలతో సదరం సర్టిఫికెట్..

గుంటూరు: దివ్యాంగులకు ప్రభుత్వం జారీ చేసే సదరం సర్టిఫికెట్ ఇప్పుడు ఏపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి.. టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. దాదాపు 15 నెలలు అవుతోంది. అయినప్పటికీ కొందరు క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం.. తీవ్ర విమర్శలకు కారణం అవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు జరిగి ముఖ్యమంత్రి, అధికార పార్టీ మారి.. 15 నెలలు గడుస్తున్నా.. అధికారులు జారీ చేసే పత్రాలపై మాజీ సీఎం, గత ప్రభుత్వానికి సంబంధించిన గుర్తులు, చిహ్నాలు, ఫోటోలు ఉండటం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఇక ఇటీవల ఓ దివ్యాంగురాలికి జారీ చేసిన సదరం సర్టి ఫికెట్‌పై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, గత ప్రభుత్వం ఇచ్చిన నవరత్నాలు పథకాలకు సంబంధిం చిన లోగో ఉండటం.. అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

గుంటూరు జిల్లాలోని బ్రాడీపేటకు చెందిన ఓ దివ్యాంగురాలు .. తనకు సదరం సర్టిఫికెట్ కావాలని అధికారులకు కొన్ని నెలల క్రితం దరఖాస్తు పెట్టుకుంది. 127వ వార్డు సచివాలయం పరిధిలో ఉండే ఓ దివ్యాంగురాలికి ఈ ఏడాది ఫిబ్రవరి నెల 20వ తేదీన గుంటూరు జీజీహెచ్‌లో మెడికల్ టెస్టులు చేసి.. 100 శాతం వైకల్యం ఉందని డాక్టర్లు ధృవీకరించి సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ క్రమంలోనే 127వ వార్డు సచివాలయ సిబ్బంది.. అప్పటి నుంచి ఆమెకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడంలో తీవ్ర జాప్యం చేశారు. ఎట్టకేలకు ఇటీవల మంగళవారం (సెప్టెంబర్ 2వ తేదీ)న సంక్షేమ శాఖ కార్యదర్శి రవికుమార్.. ఆ దివ్యాంగురాలి కుటుంబానికి సదరం సర్టిఫికెట్ అందించారు.

అయితే ఆ సదరం సర్టిఫికెట్ చూసి.. ఆమె కుటుంబం షాక్‌కు గురైంది. ఎందుకంటే దానిపై మాజీ సీఎం జగన్, నవరత్నాల లోగో ఉండటం చూసి అవాక్కయ్యారు. దీనిపై అభ్యంతరం తెలిపి ప్రశ్నించగా.. సంక్షేమ కార్యదర్శి రవికుమార్ సరైన రీతిలో స్పందించలేదు. పైగా.. జగన్ ఫొటో ఉంటే సర్టిఫికెట్ చెల్లదా అంటూ ఆ దివ్యాంగురాలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఫోటో ఉన్న సర్టిఫికెట్‌ను మార్చేసి.. కొత్తది ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా.. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా స్పందించారు. ఇక ఈ విషయం కాస్తా.. గుంటూరు జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు వద్దకు చేరింది.

దీంతో 127వ వార్డు సచివాలయం సిబ్బందిని పిలిపించిన జీఎంసీ కమిషనర్.. వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యా డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీ ఆర్.రామబిల్వికాదేవి, వార్డు సంక్షేమ సెక్రెరటరీ వి.రవికుమార్‌లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే సమయంలో నోడల్ అధికారి, ఏఈ కె.సాంబ శివరావు, పరిపాలన కార్యదర్శి ఎ.నాగమణిలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

## కొత్త స్మార్ట్ రేషన్ కార్డు రాలేదా..

ఏపీ: సచివాలయాలు, రేషన్ షాపుల్లో వేలిముద్ర వేసి స్మార్ట్ కార్డులు తీసుకుంటున్నారు. అయితే ఈ రేషన్ కార్డుల్ని ఇళ్ల దగ్గరకు కూడా తీసుకొచ్చి ఇస్తున్నారు. అయితే కొందరికి స్మార్ట్ రేషన్ కార్డులు ఇంకా రాలేదు.. దీంతో ఏం చేయాలో తెలియక ఆందోళనలో ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు అధికారులు. కొంతమంది రేషన్ కార్డులు వేరే రేషన్ డిపో డీలర్లకు మ్యాప్ అయ్యాయని చెబుతున్నారు. అలాంటి కార్డుల్ని పరిశీలించి.. వారి, వారి డిపోలకు త్వరలోనే పంపుతామంటున్నారు. రేషన్ కార్డు తీసుకోవడానికి కుల ధ్రువీకరణ పత్రం అవసరం లేదన్నారు. ఒకవేళ అప్పటికి రేషన్ కార్డులు రాకపోతే సచివాలయంలో సంప్రదించాలని సూచిస్తున్నారు. అలాగే స్మార్ట్ రేషన్ కార్డు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. పాత కార్డు ద్వారా కూడా రేషన్ సరకులు తీసుకోవచ్చు అంటున్నారు.

Request Status Check%' అనే లింక్ ఉంటుంది. ఆ లింక్‌పై క్లిక్ చేయాలి. రేషన్ కార్డు అప్లై చేసినప్పుడు ఇచ్చిన నంబర్‌ను ఎంటర్ చేయాలి. కింద క్యాప్చాను నమోదు చేసి సెర్చ్‌పై క్లిక్ చేయాలి. అప్పుడు రేషన్ కార్డు స్టేటస్ కనిపిస్తుంది. ఒకవేళ కార్డు పెండింగ్‌లో ఉంటే, ఎవరి దగ్గర పెండింగ్‌లో ఉందో కూడా తెలుసుకోవచ్చు. కాబట్టి కొత్త రేషన్ కార్డుల గురించి టెన్షన్ పడాల్సిన అవసరం లేదు.. ఈ వెబ్సైట్ ద్వారా స్టేటస్ తెలుసుకో వచ్చు. మరోవైపు రేషన్‌లో పంపిణీలో ఎలాంటి సమస్యలు న్నా నేరుగా ఫిర్యాదు చేయొచ్చని సూచించారు.కొంతమంది వృద్ధుల వేలిముద్రలు పడక ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని.. అలాంటి వారికి వచ్చే నెల నుంచి ఐరిస్ ద్వారా సరకులు అందజేస్తామ న్నారు అధికారులు. ఆగస్టు 25 నుంచి.. శ్రీకాకుళం, విజ యనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదా వరి, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, తిరుపతి జిల్లాలో పంపిణీ చేస్తున్నారు. ఆగస్టు 30 నుంచి కాకినాడ, ఏలూరు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో పంపిణీ చేస్తున్నారు. సెప్టెంబ రు 6 నుంచి అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనంతపురం జిల్లాల్లో పంపిణీ చేస్తారు. సెప్టెంబరు 15 నుంచి బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లో అందించనున్నారు.

# ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షలు, కేబినెట్ గ్రీన్ సిగ్నల్



ఏపీ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ సచివాలయంలో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద.. యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయంతో.. రాష్ట్రంలోని ప్రతీ పౌరుడుకి ఆరోగ్య బీమా కల్పించనున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య బీమా అందించనున్నారు. ఇక ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని ఒక్కో కుటుంబానికి ప్రతీ సంవత్సరానికి రూ.25 లక్షల వరకు ఫ్రీగా మెడికల్ ట్రీట్‌మెంట్ అందించనున్నారు.

ఇక పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడాలు లేకుండా అన్ని కుటుంబాలకూ ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీని అమలు చేయాలని ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఏపీలోని 1.63 కోట్ల కుటుంబాలకు.. ఆరోగ్య బీమాను కల్పించేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణను తయారు చేసింది. ఈ నేపథ్యంలోనే 2,493 నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా మెడికల్ ట్రీట్‌మెంట్ అందించేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయనుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,257 రకాల ట్రీట్‌మెంట్‌లను హైబ్రిడ్ పద్ధతిలో ఉచితంగా ప్రజలకు అందించనున్నారు. ట్రీట్‌మెంట్ కోసం వచ్చేవారికి వీలైనంత త్వరగా అప్రూవల్ ఇచ్చేందుకు కూడా చర్యలు చేపడుతున్నారు. అప్లై చేసుకున్న 6 గంటల్లోనే ట్రీట్‌మెంట్‌కు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ కోసం చర్యలు చేపట్టారు. రూ.2.5 లక్షలలోపు ఉన్న ట్రీట్‌మెంట్‌లకు సంబంధించిన క్లెయిమ్‌లు.. ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా సరికొత్త విధానాన్ని తీసుకువచ్చారు. ఇక రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు అయ్యే వైద్య ఖర్చులను ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చెల్లించనుంది. ఇక ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.43 కోట్ల పేద కుటుంబాలతోపాటు.. 20 లక్షల మంది మధ్య తరగతి, ఉన్నత వర్గాలకు చెందిన కుటుంబాలకు ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీని వర్తింపజేసేలా కొత్త విధానాన్ని తీసుకువచ్చారు. ఇక.. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి కూడా ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలో ఆంధ్రప్రదేశ్‌లో 10 కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేసేందుకు ఆమోదం కల్పించింది. ఈ 10 కాలేజీలను ఒకే దశలో కాకుండా రెండు దశల్లో నిర్మించనున్నారు. మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లె, పెనుగొండ, పాలకొల్లు, బాపట్ల, అమలాపురం, నర్సీపట్నం, పార్వతీపురంలో కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయనున్నారు.

## వినాయకుడి లడ్డూని వేలం పాటలో దక్కించుకున్న టీడీపీ ఎంపీ..



ఏపీ: తెలుగు రాష్ట్రాల్లో గణపతి ఉత్సవాలు ముగింపు దశకు వచ్చాయి. ఈ క్రమంలో వినాయకుడి లడ్డూల వేలంపాటల సందడి కనిపిస్తోంది. గణపతి మండపాల దగ్గర లడ్డూలకు వేలం పాటలు నిర్వహిస్తున్నారు. అయితే టీడీపీ ఎంపీ కూడా వేలం పాటలో పాల్గొని వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. కర్నూలులోని ఓల్డ్ సిటీ రాంబొట్ల ఆలయం దగ్గర మండపంలో గణపతిని ప్రతిష్ఠించారు. ఇవాళ నిమజ్జనం నిర్వహిస్తుండటంతో.. మండపం దగ్గర వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. నంద్యాల టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి కూడా వేలం పాటలో పాల్గొన్నారు.. లడ్డూను రూ.6.01 లక్షలకు కైవసం చేసుకున్నారు. మరోవైపు కర్నూలులలో ఇవాళ నిమజ్జనోత్సవానికి భారీ ఏర్పాట్లు చేశారు. నగరంలోని వినాయక ఘాట్‌లో విగ్రహాల నిమజ్జనం సాయంత్రం నుంచి ప్రారంభమవుతుంది. నిమజ్జనాల వినాయ ఘాట్‌లో 7 క్రేన్లు, స్టాంటన్‌పురంలో 2 క్రేన్లు ఏర్పాటు చేశారు అధికారులు. ఇవాళ నగరంలో నిమజ్జనం ఉండటంతో రాజ్‌విహార్ కూడలి నుంచి కలెక్టరేట్ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. ఈ మేరకు పోలీసులు కలెక్టరేట్, సీ క్యాంప్ రూట్‌లో రాకపోకలను నిలిపివేశారు. శోభాయాత్ర, వినాయక నిమజ్జనాలు ఉండటంతో.. దాదాపు 2వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. శ్రీశైలం జలాశయానికి జూన్ 1 నుండి జూరాల నుంచి, జూలై 5 నుండి సుంకేసుల నుండి వరద నీరు వస్తోంది. ఇప్పటివరకు 1133.57ల నీరు చేరింది. 43 రోజుల పాటు గేట్లు ఎత్తారు. వరద తగ్గడంతో వాటిని మూసివేశారు. ప్రస్తుతం నీటిమట్టం 883.20 అడుగులకు, నీటి నిల్వ 205.6627లకు చేరింది. జూరాల, సుంకేసుల నుండి 1,73,883 క్యూసెక్కుల వరద వస్తోంది. విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 66,568 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ సంవత్సరం విద్యుత్ ఉత్పత్తి రికార్డును అధిగమించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దాదాపు 43 రోజులపాటు శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తారు.. వరద ఉధృతి తగ్గడంతో గేట్లు మూసివేశారు. ఇప్పుడు జలాశయంలో నీటిమట్టం 883.20 అడుగులకు చేరింది. నీటి నిల్వ 205.6627 లుగా నమోదైంది.

ప్రస్తుతం జూరాల, సుంకేసుల నుండి కలిపి 1,73,883 క్యూసెక్కుల నీరు వస్తోంది. ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఉత్పత్తి చేసిన తరువాత 66,568 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం ద్వారా సంవత్సరానికి 1,000 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత సంవత్సరం 1,886 విద్యుత్ ఉత్పత్తి చేశారు. ఈ సంవత్సరం ఆ రికార్డును కూడా అధిగమించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## నడకమార్గంలో నవంబర్‌లోపు అమలు చేయాల్సిందే..

తిరుమల: నడకమార్గానికి సంబంధించి ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వన్యమృగాల నుండి భక్తులను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలకు సంబంధించి సూచనలు చేసింది. అలిపిరి నుండి తిరుమలకు నడిచే దారిలో వన్యమృగాల నుంచి భక్తులకు భద్రతా కల్పించేలా.. (వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా), అటవీ శాఖ, టీటీడీ అధికారుల కమిటీ సిఫార్సులను అమలు చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది నవంబర్ నాటికి ఈ సిఫార్సుల్ని అమలు చేయాలని టీటీడీ ఈవోకి స్పష్టం చేసింది. నడకమార్గంలో చిరుత దాడిలో మరణించిన చిన్నారి తల్లిదండ్రులకు అదనంగా రూ.15 లక్షల పరిహారం ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 24కు వాయిదా వేసింది.

అలిపిరి నుంచి తిరుమల వరకు నడక దారిలో ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేయాలని బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి 2023లో హైకోర్టులో పిల్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జంగ్గా.. నడక మార్గంలో వన్యప్రాణులు ప్రవేశించే అవకాశం ఉన్న చోట్ల కంచె ఏర్పాటు చేశామని కోర్టుకు టీటీడీ తరపు న్యాయవాది తెలిపారు. అయితే కామన్ కమిటీ సిఫార్సులను ఎంతవరకు అమలు చేశారో తేల్చే బాధ్యతను తిరిగి ఆ కమిటీకే అప్పగిస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే నడకమార్గంలో భక్తుల రక్షణపై చర్యలు తీసుకోవాలని టీటీడీని హైకోర్టు ఆదేశించింది.

2023లో నెల్లూరు జిల్లాకు చెందిన కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనం కోసం అలిపిరి నడకమార్గంలో వెళుతుండగా చిరుత దాడి కలకలం రేపింది. ఆ ఫ్యామిలీలో ఆరేళ్ల చిన్నారి లక్షితపై చిరుత దాడి చేసి చంపేసింది. ఈ ఘటన సంచలనంగా మారగా.. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కూడా మరో బాలుడిపై చిరుత దాడి చేసింది. అయితే ఈ ఘటనల తర్వాత నడక మార్గంలో కంచె ఏర్పాటు చేయాలని భానుప్రకాష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై టీటీడీ కూడా అధ్యయనం చేస్తోంది.



## శ్రీవారికి ప్రముఖ విద్యాసంస్థల చైర్మన్ భారీ విరాళం..

తిరుమల: శ్రీవారిని నిత్యం వేలాది మంది భక్తులు దర్శించు కుంటారు. ఇలా దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులు డబ్బు లు, బంగారం, వెండి వంటి కానుకలను హుండీలో వేస్తారు. మరికొందరు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు ఇస్తారు. ఈ విరాళాలు లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ఉంటాయి. తాజాగా మరో భక్తుడు తిరుమల శ్రీవారికి భారీ విరాళాన్ని అందజేశారు.. పేదవారు, భక్తుల ప్రాణాలు కాపాడే కీలకమైన ప్రాణదాన ట్రస్టు కోసం ఇచ్చారు. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ ద్వారా వైద్యం అందిస్తారు. తిరుమల శ్రీవారికి శశి విద్యాసంస్థల చైర్మన్ భారీ విరాళాన్ని అందజేశారు. టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు శశి విద్యాసంస్థల తరపున రూ 1,01,11,111 విరాళం ఇచ్చారు. ఈ మేరకు శశి విద్యాసంస్థలు అధినేత బూరుగుపల్లి రవికుమార్ దంపతులు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుని తిరుమలలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి విరాళం డీడీని అందజేశారు. విరాళం అందజేసిన దాత రవికుమార్ దంపతులను టీటీడీ చైర్మన్ అభినందించారు. అలాగే బుధవారం టీటీడీకి ఖరీదైన ఎలక్ట్రిక్ బస్సు విరాళంగా అందజేశారు.

తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం లో గురువారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహిం చారు. ఉదయం కల్యాణ మండపం నందు స్నపన తిరు మంజనం, శాత్తుమొర, ఆస్థానం చేపట్టారు. అనంతరం జాప్యం, మూలవర్లకు, ఉత్సవర్లకు ఉపసన్నిధి నందు పవిత్ర సమర్పణ, విమాన ప్రాకారం, ధ్వజస్తంభం, మాడ వీధులలో శ్రీ మఠం ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు తిరువీధి ఉత్సవం చేపట్టారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు తిరువీధి ఉత్సవం చేపట్టారు. రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ పెద్ద జీయర్, శ్రీ శ్రీ చిన్న జీయర్లు, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్‌లు, ఆలయ ఇన్స్పెక్టర్లు , అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామివారి ఆలయంలో గురువారం మహాపూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిశాయి.ఇందులో భాగంగా ఉదయం పవిత్ర విసర్జన, కుంభప్రోక్షణ, మహా నివేదన, బలిహరన, తీర్థ ప్రసాద గోష్టి, సంభావన, పవిత్ర వితరణ తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం ఉత్సవ మూర్తులు ఊరేగింపుగా వెళ్లి భక్తులకు దర్శనమిస్తారు. ఇటు

ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, యాగ శాలలో పూర్ణాహుతి, పుణ్యాహవచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు జరిగాయి. అనంతరం స్నపన తిరుమంజనం చేపట్టారు. సాయంత్రం చతుష్టానార్చన, పూర్ణాహుతి జరుగనుంది.

## ఆ కోళ్లకు ఏమైంది?..

విజయనగరం: జిల్లాలో లక్షల సంఖ్యలో కోళ్ల మరణాలు కలకలం రేపాయి. అంతుచిక్కని వ్యాధితో కొత్తవలస ప్రాంతంలో కోళ్ల మరణాలు ఆగడం లేదు. రామలింగపురంలో రెండు రోజుల్లో ఒకే ఫారంలో 38 వేల నాటుకోళ్లు చనిపోయాయి. దీంతో పౌల్ట్రీ యజమానులు ఆందోళనలో ఉన్నారు. బ్రాయిలర్ కోళ్లు చనిపోవడంతో ఫారాలన్నీ నిర్మాను ష్యంగా మారాయి. రామలింగపురానికి చెందిన రాంబాబు ప్రియాంక ఆగ్రో ఫారమ్స్ పేరుతో 13 రేకుల షెడ్లలో 40 వేల నాటు కోళ్లను పెంచుతు న్నాడు. ఆయన కోళ్లకు ఒక తెలియని వ్యాధి సోకింది. సోమ, మంగళవారాల్లో 38 వేల కోళ్లు చనిపోయాయి. మిగిలిన కోళ్లు కూడా బుధవారం నాటికి చనిపోయేలా ఉన్నాయట.. దీంతో యజమాని రాంబాబు ఆందోళనలో ఉన్నారు.

నాటు కోళ్లకు చిన్నపాటి రోగాలు వస్తే తట్టుకుంటాయని.. అందుకే హేచరీస్‌తో ఒప్పందం చేసుకోలేదన్నారు రాంబాబు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా వరకు కోళ్లను అమ్ముతున్నట్లు రాంబాబు చెబుతున్నారు. ఈ కోళ్లను దాదాపు 180 రోజుల పాటు కోళ్లను పెంచి అమ్ముతానని..మార్కెట్‌కు తరలించే సమయానికి వ్యాధి రావడంతో రెండు రోజుల్లో 38 వేల కోళ్లు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 28 నుంచి అంతుచిక్కని వ్యాధితో కోళ్లు చనిపోతున్నా యని సమాచారం వచ్చిందంటున్నారు అధికారులు. తాము చనిపోయిన కోళ్లను పరిశీలించామని.. వెంటనే నమూనాలను సేకరించి విజయవాడ ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు.. ఆ రిపోర్ట్‌లు వచ్చాకే క్లారిటీ వస్తుందంటున్నారు.. అప్పుడు ఏం చేయాలో ఓ నిర్ణయానికి వస్తామంటున్నారు. కొత్తగా కోళ్లను తీసుకొచ్చి పెంచొద్దని.. వెంటనే కోళ్ల ఫారాల్లో ఉన్న వ్యర్థాలను పూర్తిగా తొలగించి నిప్పు పెట్టాలని సూచిస్తున్నారు అధికారులు. చనిపోయిన కోళ్లను పూడ్చి పెట్టాలని.. ఖాళీ చేసిన ఫారాల్లో షెడ్‌లను శుభ్రం చేయాలంటున్నారు. అలాగే వ్యాధి సోకిన కోళ్ల వ్యర్థాలను పొలాల్లో ఎరువు కింద కూడా వాడొద్దని సూచిస్తున్నారు. కోళ్లకు సోకింద బర్డ్ ఫ్లూ కాదంటున్నారు అధికారులు.



## పిఠాపురం టీచర్లకు పవన్ కళ్యాణ్ సర్‌ప్రైజ్..



ఏపీ: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ టీచర్లకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో టీచర్లకు బహుమతులు పంపారు. పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లోని.. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో పనిచేసే 2 వేల మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఆయన కానుకలు అందజేశారు. మహిళలకు చీరలు, పురుషులకు ప్యాంటు-షర్టులు పంపిణీ చేశారు.

పవన్ కళ్యాణ్ పంపిన కానుకలను ఒక ప్రత్యేక టీమ్ విద్యాశాఖ కార్యాలయాలకు ఉదయాన్నే చేరవేసింది. అక్కడి నుంచి వాటిని ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం పంపిన బహుమతులు అందుకోవడంతో ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు కానుకల్ని పంపిన పవన్ కళ్యాణ్‌కు ఉపాధ్యాయులంతా కృతజ్ఞతలు తెలిపారు. గత నెలలో శ్రావణ మాసం సందర్భంగా కూడా పిఠాపురం మహిళలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కానుకల్ని పంపారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని పాదగయ క్షేత్రంలో ఐదు బృందాలుగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలోని మహిళలకు శ్రావణమాసం సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు భార్య పద్మజ 14 వేల చీరలు పంపిణీ చేశారు. జనసేన నాయకులతో కలిసి పద్మజ మహిళలకు చీరలు, పసుపు, కుంకుమలు అందజేశారు.

పిఠాపురం నియోజకవర్గానికి మాత్రమే కాదు గిరిజనులకు కూడా కానుకల్ని పంపించి పెద్ద మనసు చాటుకున్నారు పవన్ కళ్యాణ్. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజనులకు చెప్పులు పంపించారు. అలాగే తన తోటలో కాసిన మామిడి పండ్లను గిరిజనలకు పంపారు. అలాగే ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరిజనులకు కూడా కానుకను పంపారు. వారికి రగ్గుల్ని పంపించగా.. అధికారులు వాటిని పంపిణీ చేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 5న అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటిస్తారు. అరకులోయలోని మడగడ అనే గిరిజన గ్రామానికి వెళ్లనున్నారు. అక్కడ గిరిజనులు జరుపుకునే బలి పోరోబ్ ఉత్సవంలో ఆయన పాల్గొంటారు. గిరి పుత్రుల ఆహ్వానం మేరకు ఆయన ఈ ఉత్సవానికి హాజరవుతున్నారు. ఇది 12 రోజుల పాటు జరిగే ఉత్సవం కావడం విశేషం.

# పెరగనున్న భూముల ధరలు.. సీఎం రేవంత్ కీలక నిర్ణయం..!



తెలంగాణ: భూముల ధరలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువను సవరించడానికి సర్కార్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఔటర్ రింగ్ రోడ్ లోపల, వెలుపల ఉన్న 20 మున్సిపల్ కార్పొరేషన్లు, ఏడు కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రమే మార్కెట్ విలువ సవరణకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్రమంతటా భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 144 సబ్-రిజిస్ట్రార్ల పరిధిలో భూముల మార్కెట్ విలువలను సవరించడానికి స్టాంపుల శాఖ కొత్త ప్రతిపాదనలను రూపొందిస్తోంది. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడం. కేవలం %ూ==% లోపల, వెలుపల సవరణ చేపడితే ప్రభుత్వానికి దాదాపు రూ. 2 వేల కోట్లు అదనపు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ విలువ సవరణ చేపడితే ఈ ఆదాయం రూ. 4 వేల కోట్లకు పైగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాంతాల వారీగా మార్కెట్ విలువలో మార్పులు అధికారులు ప్రస్తుతం ఏయే ప్రాంతాల్లో మార్కెట్ విలువను పెంచాలి, ఎక్కడ తగ్గించాలి అనే దానిపై కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు దాని చుట్టుపక్కల జిల్లాల్లో బహిరంగ మార్కెట్ విలువ ఎక్కువగా ఉన్నచోట రిజిస్ట్రేషన్ల విలువను పెంచాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇక్కడ వాస్తవ విక్రయ ధరలు, రిజిస్ట్రేషన్ ధరల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ వంటి కొన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ధారించిన మార్కెట్ విలువ కన్నా బహిరంగ మార్కెట్ విలువ తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి చోట్ల మార్కెట్ విలువను తగ్గించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలనే అభిప్రాయం ఉంది.

ప్రస్తుతం రిజిస్ట్రేషన్లపై 7.5% ఛార్జీ వసూలు చేస్తున్నారు. ఈ ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. అయితే మార్కెట్ విలువ సవరణ ద్వారానే ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం సమకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువ సవరణ ప్రక్రియను అమలు చేయడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. అదనపు కలెక్టర్ల నేతృత్వంలోని మదింపు కమిటీలు ఇప్పటికే గత ప్రతిపాదనలపై సమావేశాలు నిర్వహించి కొలిక్కి తెచ్చినప్పటికీ ఇప్పుడు కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా కసరత్తు చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో మరింత పారదర్శకత వస్తుందని, అక్రమ లావాదేవీలకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు.



## ఖైరతాబాద్ గణేషుడి దర్శనానికి వెళ్తున్నారా..?

హైదరాబాద్: సుప్రసిద్ధ ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులకు అలర్ట్. బడా గణేష్ దర్శనానికి ఈ రోజే చివరి రోజు. దీంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తు న్నారు. బుధవారం కూడా భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో క్యూలైన్ల లో తోపులాటలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా వీఐపీ ల రాకపోకల సమయంలో సాధారణ భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధిక రద్దీ మరియు ఎండ కారణంగా దాదాపు 12 మంది భక్తులు సొమ్మసిల్లి పడిపోయిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కాబట్టి, పిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు దర్శనానికి వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికా రులు సూచించారు.

ఇప్పటివరకు దాదాపు 30 లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత మహా గణపతికి కలశ పూజ నిర్వహించి, దర్శనాలు నిలిపివేస్తారు. సెప్టెంబర్ 6వ తేదీన బడా గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం జరగనుంది. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా శంషాబాద్ నుంచి భారీ క్రేన్‌ను తీసుకువస్తున్నారు. ఈ సంవత్సరం శోభాయాత్రలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొననున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. చార్మినార్, ఎంజే మార్కెట్ ప్రాంతాల్లో జరిగే శోభాయాత్రలోనూ అమిత్ షా పాల్గొంటున్నారు. ఈ కారణంగా భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టంగా ఉండనున్నాయి. ఈ నెల 6వ తేదీన జరగనున్న గణేశ్ ఉత్సవాల మహా శోభాయాత్రకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. గణపతి నిమజ్జనం కోసం బాలాపూర్ నుంచి ట్యాంక్ బండ్ వరకు భారీ ఊరేగింపు సాగనుంది. ఈ నెల 6న 'మిలాద్ ఉన్ నబీ' కూడా ఉన్నందున, ఆ రోజు ముస్లిం మతపెద్దలు ఊరేగిం పును నిర్వహించకూడదని అంగీకరించారు. వారు తమ ఊరేగిం పును 14వ తేదీన నిర్వహించుకుంటారు. నిమజ్జనం సజావుగా సాగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. మొత్తం 20 ప్రధాన చెరువులు, 72 కృత్రిమ కొలనులను నిమజ్జనం కోసం సిద్ధం చేశారు. ప్రధాన చెరువుల వద్ద 130 స్థిర క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లను అందుబాటులో ఉంచారు. హుస్సేన్ సాగర్ వద్ద భద్రత కోసం 9 బోట్లు, డీఆర్ఎఫ్ బృందాలు, 200 మంది గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉంటారు. భక్తుల సౌకర్యార్థం 56,187 లైట్లను ఏర్పాటు చేశారు.

## కొత్త రేషన్ కార్డులు వచ్చిన వారికి అలర్ట్..



తెలంగాణ:కొత్త రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు అలర్ట్. వెంటనే ఈ-కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రేషన్ కార్డులో పేర్లు ఉన్న కుటుంబ సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-పాస్ యంత్రం లో తమ బయోమెట్రిక్ వేలిముద్రలను నమోదు చేయిం చుకోవాలి. బినామీలను అరికట్టడానికి, లబ్ధిదారులను గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనను ప్రవేశపెట్టింది. ఈ-కేవైసీ చేయించుకోని వారికి భవిష్యత్తులో రేషన్ బియ్యం నిలిపివేస్తామని కేంద్రం గతంలో స్పష్టం చేసింది. ఇటీవల మంజూరైన కొత్త రేషన్ కార్డులకు సెప్టెంబర్ కోటా బియ్యం కూడా విడుదలయ్యాయి. అయితే, ఈ కొత్త కార్డుల్లోని కుటుంబ సభ్యులు కూడా ఈ-కేవైసీ ప్రక్రియను తప్పని సరిగా పూర్తి చేయించుకో వాలి. గత రెండేళ్లుగా ప్రభుత్వం పలుమార్లు ఈ-కేవైసీ గడువును పెంచుకుంటూ వస్తోంది. ఈసారి ఎలాంటి జాప్యం లేకుండా లబ్ధిదా రులు త్వరగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. పాత కార్డులలో చేర్చబడిన కొత్త కుటుంబ సభ్యులు కూడా ఈ-కేవైసీ చేయించుకోవాలి. ఈ-కేవైసీ ప్రక్రియలో కొంతమంది లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, ఆధార్ అప్‌డేట్ సరిగా జరగకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నాయి. కొందరు లబ్ధిదారులు ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను నవీకరించుకున్నప్పటికీ రేషన్ దుకాణంలో ఈ-పాస్ యంత్రంలో వారి వేలిముద్రలు పడటం లేదు. దీనిపై వారు ఇతర ఆధార్ కేంద్రాలను సంప్రదించగా.. ఆధార్ నవీకరణ ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్లే ఈ-కేవైసీలో వేలిముద్రలు పడటం లేదని తెలుస్తోంది. దీంతో లబ్ధిదారులు ఆధార్ కేంద్రాలు, రేషన్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ముఖ్యంగా, చిన్నపిల్లలకు సంబంధించిన ఈ-కేవైసీ ప్రక్రియలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. పిల్లల బయోమెట్రిక్ వేలిముద్రలు సరిగా నమోదు కాకపోవడం లేదా అప్‌డేట్ సరిగా జరగకపోవడంతో వారు ఈ-కేవైసీకి దూరమవుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సరైన మార్గదర్శకాలు అందకపోవడంతో లబ్ధిదారులు గందరగోళంలో ఉన్నారు. లబ్ధిదారులు తమ ఈ-కేవైసీని సకాలంలో పూర్తి చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో రేషన్ బియ్యం నిలిచిపోకుండా చూసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. ఈ-కేవైసీ ప్రక్రియ రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచుతుందని, బినామీలను అరికట్టడంలో సహాయపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## కరెంట్ పోయిందా.. 'హాయ్' అని మెసేజ్ చేస్తే ప్రాబ్లం సాల్వ్..!



తెలంగాణ: నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. ఇప్పటికే ఒక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన విద్యుత్ సంస్థ.. తాజాగా వాట్సాప్ చాట్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరించే సేవలను ప్రారంభించింది. ఈ నూతన విధానం ద్వారా వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా,సమర్థవంతంగా పరిష్కరించ వచ్చని సంస్థ తెలిపింది. అప్రకటితక కరెంట్ కట్, విద్యుత్ మీటర్లలో సమస్యలు వంటి వాటిని ఒక్క మెసేజ్‌తో సాల్వ్ చేసుకోవచ్చు.

**వాట్సాప్ ద్వారా ఫిర్యాదు ఎలా చేయాలి?**

1టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదా రులు మొదటగా మీ ఫోన్‌లో 79016 28348 అనే నంబర్‌ను సేవ్ చేసుకోవాలి. 1ఆ తర్వాత, ఈ నంబర్‌కు వాట్సాప్ ద్వారా 'హాయ్' అని సందేశం పంపాలి. 1వెంటనే, 'వెల్‌కమ్ టు టీజీఎన్పీడీసీఎల్ కాల్ సెంటర్' అనే సందేశం వస్తుంది. 1తర్వాత, మీరు ఆంగ్లం లేదా తెలుగు భాషను ఎంచుకోవాలి. 1తదుపరి స్క్రీన్‌పై 'రిజిస్టర్ కంప్లైంట్', 'ట్రాక్ కంప్లైంట్', 'చాట్ విత్ ఏజెంట్' అనే ఆప్షన్లు కనిపిస్తాయి. 1మీరు 'రిజిస్టర్ కంప్లైంట్' ఎంచుకుని, మీ సర్వీస్ నంబర్‌ను నమోదు చేయాలి. 1సర్వీస్ నంబర్ నమోదు చేయగానే మీ విద్యుత్ సర్వీస్ వివరాలు కనిపిస్తాయి. వివరాలు సరైనవే అయితే, మీరు ఫిర్యాదుకు సంబంధించిన మెనూను చూడవచ్చు.

1మెనూలో కనిపించే సమస్యల విభాగాల నుంచి మీకు ఎదురైన సమస్యను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేయాలి. ఒకవేళ మీరు నేరుగా మాట్లాడాలనుకుంటే 'చాట్ విత్ ఏజెంట్' ఆప్షన్ ఉపయోగించవచ్చు. 1ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే మీకు ఒక కంప్లైంట్ ఐడీ లభిస్తుంది. ఈ ఐడీతో సమస్య పరిష్కార పురోగతిని ఎప్పుడైనా ట్రాక్ చేయవచ్చు.

**వేగవంతమైన పరిష్కారాలు**

ఈ వాట్సాప్ సేవలతో వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చని సంస్థ అధికారులు తెలిపారు. ఫిర్యాదును పరిష్కరించిన తర్వాత ఐవీఆర్ఎస్ ద్వారా వినియోగదారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందో లేదో నిర్ధారించుకుం టారు. అనంతరం, సేవపై ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుంటారు. అంతేకాకుండా, టీజీఎన్పీడీసీఎల్ అధికారిక వెబ్‌సైట్ www.tgnpdcl.comలో కూడా వాట్సాప్ ఐకాన్ అందుబాటులో ఉంది. ఈ ఐకాన్‌పై క్లిక్ చేసి వినియోగదారులు నేరుగా చాట్ చేయవచ్చు. ఈ కొత్త సదుపాయం, ఇప్పటికే ఉన్న 1912 వంటి టోల్‌ఫ్రీ సేవలకు అదనంగా పనిచేస్తుందని అధికారు లు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన, అత్యాధునిక సాంకేతిక సేవలు అందించాలనే లక్ష్యంతోనే ఈ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కొత్త సౌకర్యం ద్వారా మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు.

## ఫ్రీ బస్ జర్నీపై అదిరే న్యూస్..

తెలంగాణ: ఆధార్ కార్డులో రాష్ట్రం పేరు 'ఆంధ్రప్రదేశ్' అని ఉండటంతో కొందరు కండక్టర్లు మహిళా ప్రయాణికులను ఉచిత ప్రయాణానికి అనుమతించటంలేదు. రాష్ట్ర విభజనకు ముందు తీసుకున్న ఆధార్ కార్డులను చాలామంది అప్‌డేట్ చేసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి ఎదురవుతోంది. దీంతో అడ్రస్ తెలంగాణలో ఉన్నప్పటికీ.. రాష్ట్రం పేరు ఆంధ్రప్రదేశ్ అని ఉండటాన్ని చూసి జీరో టికెట్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని, కొన్ని సందర్భాల్లో మహిళా ప్రయాణికులను బస్సుల మధ్యలోనే దించేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అలాగే, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర గుర్తింపు కార్డులు చూపించినా కూడా కొంతమంది కండక్టర్లు ఆధార్ తప్పనిసరి అని ఒత్తిడి చేశారని వార్తలు వచ్చాయి. ఈ సమస్యల నేపథ్యంలో ప్రజల నుంచి, మహిళా సంఘాల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనలపై టీజీఎస్ఆర్టీసీ అధికారులు స్పందించారు. గ్రేటర్ హైదరాబాద ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ స్పష్టమైన ప్రకటన విడుదల చేశారు. మహిళా ప్రయాణికుల ఆధార్ కార్డులో తెలంగాణ రాష్ట్ర పరిధిలోని చిరునామా ఉంటే చాలు, ఉచిత ప్రయాణానికి అనుమతించాలని చెప్పారు. రాష్ట్రం పేరు ఆంధ్రప్రదేశ్ అని ఉన్నా సరే చిరునామా తెలంగాణలో ఉంటే సరిపోతుందని వెల్లడించారు.

కేవలం ఆధార్ కార్డు మాత్రమే కాకుండా, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, లేదా ప్రభుత్వం జారీ చేసిన నివాస చిరునామా కలిగిన ఏ ఇతర గుర్తింపు కార్డు అయినా సరే చెల్లుబాటు అవుతుందని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కండక్టర్లు అనవసరంగా ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆర్టీసీ స్పష్టం చేసింది. కండక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, లేదా గుర్తింపు కార్డు చూపించినప్పటికీ జీరో టికెట్ ఇవ్వడానికి నిరాకరిస్తే ప్రయాణికులు వెంటనే ఆర్టీసీకి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా 040 -69440000 అనే టోల్-ఫ్రీ నెంబర్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రయాణికులు ఈ నంబర్‌కు ఫోన్ చేసి తమ ఫిర్యాదును నమోదు చేయవచ్చు. ఈ నిర్ణయం వల్ల మహా లక్ష్మి పథకం మరింత సమర్థవంతంగా, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు అవుతుందని ఆర్టీసీ ఆశాభావం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కండక్టర్లకు అవగాహన కల్పిస్తామని కూడా అధికారులు తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులు బంద్..!



తెలంగాణ: రేషన్ లబ్ధిదారులకు షాక్. రేషన్ డీలర్లు రేపు దుకాణాలు బంద్ చేయనున్నారు. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ డీలర్లు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఈ నెల 5న రాష్ట్రవ్యా ప్తంగా చౌక ధరల దుకాణాలను బంద్ చేస్తున్న ట్లు ప్రకటించింది. ఎన్నికల సమయంలో కాంగ్రె స్ పార్టీ తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఈ ఆందోళ నకు పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేష్ బాబు, ప్రధాన కార్యదర్శి హనుమాన్లు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తమకు అనే క హామీలు ఇచ్చింద ని, వాటిలో ముఖ్యంగా ప్రతి నెలా రూ.5 వేల గౌరవ వేతనం ఇస్తా మని చెప్పిందని వారు గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచినా ఆ హామీని నెరవేర్చలేదని వారు మండిపడ్డారు. అంతేకాకుండా, రేషన్ డీలర్లకు రావాల్సిన కమీషన్లను కూడా ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఆరోపించారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా ప్రజలకు సేవ చేయ డానికి రేషన్ డీలర్లు నిరంతరం శ్రమించారని, అయిన ప్పటికీ ప్రభుత్వాలు తమ పట్ల దారు ణంగా వ్యవహరిస్తున్నాయని వారు వాపోయారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా కమీషన్లు చెల్లించడంతో తాము ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్నామని రేషన్ డీలర్లు పేర్కొ న్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు ఒక్క రోజు బంద్‌కు పిలుపునిచ్చారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీంతో రేషన్ లబ్ధిదారులకు రేపు రేషన్ సరుకులు తీసుకునేందుకు వీలు లేకుండా పోతుంది.

## ఈ జిల్లాల్లో హాలిడే డిక్లేర్.. ఉత్తర్వులు జారీ



తెలంగాణ: వినాయక చవితి వేడుకల ముగింపు సంద ర్భంగా నిర్వహించే గణేశ్ నిమజ్జనం దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6వ తేదీన (శనివారం) సెలవు ప్రకటిం చింది. అయితే ఈ సెలవు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు వర్తించదు. కేవలం హైద రాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో మాత్రమే సెలవు ఉండనుంది. ఈ జిల్లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలకు సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి సంవత్సరం గణేశ్ నిమజ్జనానికి భారీగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నం దున, ట్రాఫిక్ ఇబ్బందులు, ఇతర భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. నిమజ్జనం ప్రధానంగా హుస్సేన్ సాగర్, ఇతర చెరువుల వద్ద జరగనుంది. ఈ సెలవు వల్ల ఉద్యోగులు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం లభిస్తుంది. సాధారణంగా గణేశ్ నిమజ్జనం జరిగే రోజున నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ సెలవు కారణంగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణ ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో వారికి ఇబ్బందులు కలగొద్దనే ఉద్దేశ్యంతో పైన పేర్కొన్న జిల్లాల పరిధిలోని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో యథావిధిగా కార్యకలాపాలు కొనసాగుతాయి.

**వరుసగా మూడ్రోజుల సెలవు..**

ఇక ఆయా జిల్లాల పరిధిలోని విద్యార్థులకు, ఉద్యోగులకు మరో గుడ్‌న్యూస్ ఏంటంటే వరుసగా మూడ్రోజుల సెలవులు రానున్నాయి. సెప్టెంబర్ 5 శుక్రవారం రోజున ముస్లింల పవిత్ర దినం మిలాద్-ఉన్-నబీ మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా తెలంగాణ సర్కార్ ఇప్పటికే సెలవు దినంగా ప్రకటించింది. సెప్టెంబర్ 6న శనివారం గణేష్ నిమజ్జనాల సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో సెలవు ప్రకటించారు. ఆ తర్వాత రోజు సెప్టెంబర్ 7న ఆదివారం వస్తోంది. దీంతో ఆయా జిల్లాల్లో వరుసగా మూడ్రోజులు సెలవులు వచ్చినట్లు అయింది. ఈ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్, కాలేజీ విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఇది నిజంగా తీపి కబురే. ఈ మేరకు వీకెంట్ టూర్ ప్లాన్ చేసుకునేందుకు అవకాశం దక్కింది.


## ఘోర రోడ్డు ప్రమాదం

**అక్కడికక్కడే ముగ్గురు మృతి..**

నిజామాబాద్: జిల్లా భక్తులు మహారాష్ట్రలోని వినాయక దర్శనానికి వెళ్లి, తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత అక్కడి ప్రాంతంతో పాటు.. వారి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లింది మొదలు భద్రంగా తిరిగి ఇంటికి వస్తామో రామో తెలియదు. అందుకే వాహనం నడిపే ప్రతీ ఒక్కరు నిర్లక్ష్యం లేకుండా నడపాలి. లేదంటే ఇటువంటి ఘటనలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

మానవ జీవితానికి విలువ అపారమని చెప్పడం మాటల్లో సులభం.. కానీ దాన్ని కోల్పోయిన కుటుంబాల బాధ మాత్రం వర్ణనాతీతం. అప్పటి వరకు ఒకరినొకరు మాట్లాడుకుంటూ నవ్వుకుంటూ ఉన్న మనిషి ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోతే తట్టుకోవడం చాలా కష్టం. ఇలా సరదాగా కారులో దేవుడి దర్శనం చేసుకొని ఇంటికి వెళ్తున్న ఆ కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన భక్తులు, మహారాష్ట్రలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలజ్ కర్ర వినాయకుడి దర్శనానికి బయలుదేరారు. భక్తి భావంతో నిండిన వారి ప్రయాణం క్షణాల్లోనే విషాదంగా మారుతుందని ఎవరూ ఊహించలేదు. నిన్న ఉదయం వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామం నుండి 15 మంది భక్తులు మూడు కార్లలో బయలుదేరారు. వారు దైవ దర్శనం ముగించుకొని సాయంత్రం తిరుగు ప్రయాణం మొదలు పెట్టారు. ఈ క్రమంలో.. మహారాష్ట్ర బోకర్ తాలూకా నందా గ్రామం వద్ద ముందే నిలిపి ఉన్న లారీని వారి కారు వెనుక నుండి ఢీకొట్టింది. ఒక్క క్షణంలోనే చీకట్లు నిండిపోయాయి. భార్యాభర్తలు చేకూరి బుల్లిరాజు (53), సునీత (48)తో పాటు వాణి (45) ప్రాణాలు అక్కడికక్కడే వదిలారు.

ఈ సంఘటనలో గుణం శేఖర్, నీలిమ తీవ్ర గాయాలు పాలయ్యారు. వారిని తొలుత సమీపంలోని ఆసుపత్రికి తరలించి, తర్వాత మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ భైంసా ఆసుపత్రులకు మార్చారు. వైద్యులు ప్రాణాపాయం నుంచి బయటపడేలా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే స్పాట్‌లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వీళ్లంతా ఎన్నో ఆశలు పెట్టుకుని పవిత్ర యాత్రకు వెళ్లారు. దేవుడి దర్శనం వారిని సంతోషంతో నింపుతుందని అనుకున్నారు. కానీ ఇంటికి తిరిగి చేరకుండా మృతదేహాలుగా రావడం అక్కడి గ్రామంలోనూ, వారి బంధువుల ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బోకర్ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు భద్రత లోపాలు, డ్రైవర్ల అలసట, నిర్లక్ష్యం వంటి అంశాలు మళ్లీ చర్చనీయాంశాలవుతున్నాయి. డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తత ఎంతో ముఖ్యం.



# వామ్మో రన్ టైమ్ అంతా...

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ది రాజా సాబ్ టాకీ పార్ట్ షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పాటల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. తాజాగా నిర్మాత విశ్వప్రసాద్ ఈ సినిమా రన్‌టైమ్ పై స్పందించారు. మొత్తం నాలుగున్నర గంటల ఫుటేజ్ రెడీ అయిందని, ఎడిటింగ్ తర్వాత సినిమా 2 గంటల 45 నిమిషాలు లేదా 3 గంటల రన్‌టైమ్‌లోకి కుదించబడుతుందని తెలిపారు. ఫ్యాన్స్ కోరుకునే మాస్, కామెడీ, పాటలు, విజువల్స్ అన్నీ ఉండబోతున్నాయని చెప్పారు. అలాగే రాజాసాబ్ 2 కూడా కచ్చితంగా ఉంటుందన్నారు.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న రొమాంటిక్ హారర్ మూవీ ' ది రాజా సాబ్ '. ఇందులో ప్రభాస్ రెండు విభిన్న లుక్స్ కనిపించనుండగా.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేసింది. అందులో డార్లింగ్ కామెడీ టైమింగ్ చూసి వింటేజ్ ప్రభాస్‌ని గుర్తుకుతెచ్చాడని ఫ్యాన్స్ సంబరపడిపోయారు. ప్రస్తుతం టాకీ పార్ట్ షూటింగ్ పూర్తికాగా.. సాంగ్స్ షూటింగ్ వర్క్ మిగిలి ఉంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సంబంధించిన ఎన్నో విశేషాలను తాజా ఇంటర్వ్యూలో విశ్వప్రసాద్ షేర్ చేసుకున్నారు. 'ది రాజా సాబ్' రిలీజ్‌పై వస్తోన్న ఊహాగానాలు, రన్ టైమ్, సీక్వెల్ గురించి స్పందించారు. "ది రాజా సాబ్' షూటింగ్ అక్టోబర్‌కి కంప్లీట్ అవుతుంది. మొత్తం సినిమా ఫుటేజీ నాలుగున్నర గంటలు వస్తుంది. దాన్ని ఎడిట్ చేసి 3 గంటలు లేదా 2.45 గంటలకు కుదించేలా ప్లాన్ చేస్తాం. ప్రభాస్ నుంచి ప్రేక్షకులు ఏం కోరుకుంటారో అన్నీ ఇందులో ఉంటాయి. కామెడీ, రొమాన్స్, సెంటిమెంట్, యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, స్టోరీ, విజువల్ గ్రాండియర్.. ఇలా అన్నీ ఉంటాయి. ప్రభాస్ కెరీర్లో ఇది బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా నిలుస్తుందని కచ్చితంగా చెప్పగలను. 'ది రాజా సాబ్'కి సీక్వెల్ కూడా ఉంటుంది. కానీ ఆ కథ దీనితో కంటిన్యుటీ ఉండదు. అది పూర్తిగా వేరే కథ' అని చెప్పుకొచ్చారు విశ్వప్రసాద్.

'ది రాజా సాబ్' చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 5న రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం, వీఎఫ్ఎక్స్ వర్క్‌కి చాలా టైమ్ పట్టే ఛాన్స్ ఉండటంతో విడుదల వాయిదా పడేలా ఉందంటూ వార్తలొస్తున్నాయి. దీనిపై తాజా ఇంటర్వ్యూలో విశ్వప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. "ది రాజా సాబ్' చిత్రాన్ని తెలుగు బయ్యర్లు సంక్రాంతి సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 9న రిలీజ్ చేయమని అడుగుంటే, హిందీ బయ్యర్లు మాత్రం డిసెంబర్ 5నే విడుదల చేయాలని కోరుతున్నారు. మరోవైపు ప్రభాస్ ఫ్యాన్స్ కూడా సంక్రాంతికి రిలీజ్ చేస్తేనే బాగుంటుందని రిక్వెస్ట్ చేస్తున్నారు. ప్రస్తుతానికి అయితే మేం డిసెంబర్ 5 లేదా 6వ తేదీన రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నాం. ఇప్పటికే చాలా సినిమాలు సంక్రాంతికి కర్చీఫ్ వేసుకుని ఉన్నాయి. ప్రభాస్ సినిమా వస్తోందంటే కొన్ని చిత్రాలు వెనక్కి వెళ్లకతప్పదు' అన్నారు విశ్వప్రసాద్.



# నేను చేసిన మంచే కాపాడుతుంది..

ఫీనిక్స్ ఫౌండేషన్ నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, హీరో తేజ సజ్జా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి రక్తదానం ప్రాధాన్యతపై మాట్లాడుతూ, తన బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు స్ఫూర్తినిచ్చిన జర్నలిస్ట్ కథను గుర్తు చేసుకున్నారు. తేజ సజ్జా రక్తదానం చేయడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. ఒకసారి తన బ్లడ్ బ్యాంక్ సేవల ద్వారా ఓ మహిళ కుమారుడు బతికాడని తెలుసుకొని తాను భావోద్వేగానికి లోనయ్యానని చెప్పారు. సోషల్ మీడియాలో విమర్శలపై స్పందించకపోవడం వెనుక తన మంచితనమే సమాధానమని స్పష్టం చేశారు.

తెలుగు సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవి అంటే ఓ చరిత్ర. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి ఇప్పుడు ఇండస్ట్రీనే శాసించే స్థాయికి చేరారు. తనను అభిమానులు ఎంతగా ఆరాధిస్తారో... ఆయన కూడా అభిమానులకు అంతే ప్రాధాన్యత ఇస్తారు. అందుకే దేశంలో అత్యధిక అభిమాన సంఘాలున్న హీరోగా గుర్తింపు పొందారు. తనను ఇంత వాడిని చేసిన సమాజానికి ఏదైనా చేయాలన్న సంకల్పంతో బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్‌లు ఏర్పాటు చేశారు. కరోనా టైమ్‌లో ఆక్సిజన్ సిలిండర్లు ఉచితంగా అందించి కొన్ని వేల మంది ప్రాణాలు కాపాడారు. ఇండస్ట్రీలో ఎవరికి ఏ సమస్య వచ్చిన ఇప్పుడు చిరంజీవే పెద్దగా మారి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అలాంటి వ్యక్తిపైనా పడి ఏడ్చే వాళ్లు చాలామంది ఉంటారు. చిరంజీవి వ్యక్తిత్వం గురించి, ఆయన ఫ్యామిలీ గురించి మీడియాలోనూ, సోషల్‌మీడియాలోనూ కొందరు విమర్శలు చేస్తుంటారు. తనను ఎవరేమన్నా పట్టించుకోకుండా తన పనేదో తాను చూసుకుంటూ ఉండటమే ఆయన ప్రత్యేకత.

ఫీనిక్స్ ఫౌండేషన్ సహకారంతో బుధవారం జరిగిన రక్తదాన కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, యువ హీరో తేజ సజ్జా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తను చేస్తోన్న మంచి గురించి, తనపై విమర్శలు చేసే వారి గురించి భావోద్వేగంగా మాట్లాడారు. 'కొంతకాలం క్రితం ఓ రాజకీయ నాయకుడు నా గురించి అవాకులు చెవాకులు మాట్లాడాడు. ఆ తర్వాత ఆయన వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించడానికి వెళ్లగా అక్కడ ఓ మహిళ ఆయన్ని నిలదీసింది. చిరంజీవిని అన్ని మాటలు ఎందుకన్నావ్ అంటూ అందరి ముందు ఆ నాయకుడిని కడిగి పారేసింది. దీంతో కొందరు జర్నలిస్టుల ద్వారా ఆమె గురించి తెలుసుకునేందుకు ప్రయత్నించా. నువ్వు చిరంజీవి అభిమానివా అని వాళ్లు అడిగితే నేను ఆయన వ్యక్తిత్వానికి అభిమానిని అని ఆమె చెప్పినప్పుడు నా మనసు చలించిపోయింది. చిరంజీవి వల్లే తన బిడ్డ ప్రాణాలు దక్కాయని ఆమె చెప్పడంతో భావోద్వేగానికి గురయ్యా. మిమ్మల్ని చాలామంది సోషల్‌మీడియాలో ట్రోల్ చేస్తుంటారు కదా మీకేమీ అనిపించదా అని సన్నిహితులు నన్ను అడుగుతుంటారు. నేను చేసిన మంచి, నేను పొందుతోన్న అభిమానం, ప్రేమే నాకు రక్షణ కవచాలు. నేను తిరిగి మాట్లాడక్కర్లేదు. నేను చేసిన మంచే మాట్లాడుతుందని చెబుతుంటా. ఆ ఘటన తర్వాత ఆ రాజకీయ నాయకుడు మళ్లీ నా గురించి ఎక్కడా మాట్లాడలేదు. ఆయనకు తెలియకపోయినా ఇంట్లో భార్య అయినా ఇదేం పని అని మందలించే ఉంటుంది. అందుకే నేను దేనికీ స్పందించను' అని భావోద్వేగానికి గురయ్యారు చిరంజీవి.

# డేవిడ్ రెడ్డిగా మంచువారబ్బాయి




మంచు మనోజ్ హీరోగా ఇండస్ట్రీలో 21 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకులకు థ్యాంక్స్ చెబుతూ తన 21వ సినిమాను అధికారికముగా ప్రకటించారు. పనిలో పనిగా టైటిల్ పోస్టర్ ను కూడా లాంచ్ చేశారు. ఇది 1897-1922 మధ్య కాలంలో జరిగిన కథతో తెరకెక్కే హిస్టారికల్ యాక్షన్ డ్రామా అని తెలిపారు. 'భైరవం' సినిమాతో విలన్ గా రీఎంట్రీ ఇచ్చిన మంచు మనోజ్.. ఇప్పుడు మళ్లీ హీరోగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఈ సినిమాతో మంచు వారబ్బాయి ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. సీనియర్ నటుడు మంచు మెహన్ బాబు తనయుడిగా బాలనటుడిగా తెరంగేట్రం చేశాడు మంచు మనోజ్. పదేళ్ల వయసులో 'మేజర్ చంద్రకాంత్' (1993) సినిమాలో నటించాడు. ఆ తర్వాత మరికొన్ని చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన మనోజ్.. 'దొంగ దొంగది' అనే చిత్రంతో హీరోగా పరిచయమయ్యారు. 2004 ఆగస్టు 6న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర విజయం సాధించింది. ఈ మూవీ వచ్చి నేటితో సరిగ్గా 21 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా మనోజ్ తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు.

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగా 21 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న నేపథ్యంలో తన 21వ చిత్రాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాకి 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలిపారు. 1897 - 1922 మధ్య కాలంలో జరిగిన కథతో ఈ చిత్రం రూపొందనుందని, హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తారని వెల్లడించారు. ఇన్నేళ్లుగా తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రేక్షకులు ధన్యవాదాలు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. "కృతజ్ఞతతో నిండిన హృదయంతో సినీ రంగంలో నా ప్రయాణానికి నేటితో 21 సంవత్సరాలు. నేను ఇష్టపడే సినీ రంగంలో ఇప్పటికీ ఉన్నందుకు నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. అదే ప్రేమ, ఆశతో నా 21వ చిత్రంగా 'డేవిడ్ రెడ్డి' రూపొందనుందనే విషయాన్ని పంచుకుం టున్నాను. ఇది 1897 - 1922 మధ్య జరిగిన ఒక ముడి, ఇంటెన్స్, హై-ఆక్టేన్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా. దీనిని విజనరీ హనుమ రెడ్డి యక్కంటి జీవం పోస్తున్నారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఇన్ని సంవత్సరాలు నా వెంట నిలిచినందుకు ధన్యవాదాలు. రాబోయే మూవీ కోసం ఎంతో ఉత్సాహంగా ఉన్నాను" అని మనోజ్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా టైటిల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు.

మనిషి ముఖ చిత్రాన్ని తలపించేలా డిజైన్ చేసిన 'డేవిడ్ రెడ్డి' టైటిల్ పోస్టర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించి, ఢిల్లీలో పెరిగి, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిస్తున్నాడు. తిరుగుబాటు మొదలైంది" అని టైటిల్ పోస్టర్ లో పేర్కొన్నారు. చూస్తుం టే మంచు మనోజ్ ఏదో పెద్ద కథనే భుజానికి ఎత్తుకున్నట్లు అర్థమవు తోంది. 'భైరవం' చిత్రంతో విలన్ గా రీఎంట్రీ ఇచ్చిన మంచు వారబ్బా యికి ఈసారి హీరోగా ఎలాంటి సక్సెస్ దక్కుతుందో వేచి చూడాలి.

# ఈడీ విచారణకు హాజరు



నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ యాప్‌లకు ప్రచారం చేసిన నేపథ్యంలో ఆయన్ని ఈడీ అధికారులు ప్రశ్నిస్తు న్నారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి అందుకున్న పారితోషికాలు, కమీషన్లపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదే కేసులో ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్‌ను విచారించిన ఈడీ, రానా దగ్గుబాటి (11వ తేదీకి), మంచు లక్ష్మీ (13వ తేదీకి) విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది. టాలీవుడ్‌లో పలువురు ప్రముఖులు ఈ కేసులో దర్యాప్తులో ఉండటం కలకలం రేపుతోంది.

బెట్టింగ్ యాప్ కేసులో విచారణ నిమిత్తం హీరో విజయ్ దేవరకొండ ఈరోజు (ఆగస్టు 6) ఈడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది ఆత్మహత్యలకు కారణమైన బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తోన్న 29 మంది సెలబ్రెటీలపై గతంలో తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిలో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, నయన పావని, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, విష్ణు ప్రియ, రీతూ చౌదరి. యాంకర్ శ్యామల, వర్షిణి, శోభాశెట్టి, అమృత చౌదరి, నేహ పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, సుప్రీత ఉన్నారు. వీరం దరికీ బెట్టింగ్ యాప్స్ కంపెనీల నుంచి భారీ మొత్తంలో చెల్లింపులు జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరితో ఆయా కంపెనీలు చేసుకున్న అగ్రిమెంట్లు, వారి బ్యాంక్ ఖాతాల్లోకి డిపాజిట్ అయిన నగదు వివరాలను సేకరించారు. అయితే ఈ వ్యవహారంతో మనీ లాండరింగ్ జరిగి ఉండొచ్చన్న అనుమానంతో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగింది. ఆయా సెలబ్రెటీలపై కేసు నమోదు చేసి విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసులు పంపింది. ఇదే కేసుకు సంబంధించి విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ జులై 31న ఈడీ విచారణకు హాజరయ్యారు. విజయ్ దేవరకొండకి కూడా గతంలోనే ఈడీ నోటీసులు జారీచేయగా షూటింగ్ వల్ల రాలేకపోతున్నానని లేఖ పంపించారు. దీంతో ఆగస్టు 6న తప్పకుండా రావాలని ఈడీ మరో నోటీస్ పంపించింది. ఈ నేపథ్యంలోనే తన బ్యాంక్ స్టేట్‌మెంట్లతో సహా ఈడీ విచారణకు హాజరయ్యారు.

# 'వార్ 2'పై ఓపెన్ అయిన ఎన్టీఆర్



సినీ ప్రేక్షకులు ఇప్పుడంతా ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మూవీ ' వార్ 2 '. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తోన్న ఈ మల్టీస్టారర్ మూవీలో హృతిక్ రోషన్ , జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్నారు. కియారా అద్వాణీ హీరోయిన్. ఆయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 14న ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తుండటం విశేషం. ఆ క్రేజ్ దృష్ట్యా తెలుగు థియేట్రికల్ రైట్స్‌ని రూ.80 కోట్లకు కొనుగోలు చేశారు సూర్యదేవర నాగవంశీ. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఆయనే రిలీజ్ చేస్తున్నారు. ఓ డబ్బింగ్ చిత్రానికి అంత మొత్తం పెట్టడం అన్నది ఓ రికార్డుగా చెప్పొచ్చు. అయితే ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమా ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎన్టీఆర్ ఫ్యాన్స్ కళ్లుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.

రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో 'వార్ 2' యూనిట్ ప్రమోషన్ల జోరు పెంచింది. ఈ నేపథ్యంలోనే ప్రముఖ మ్యాగజైన్ ఎస్క్వైర్ ఇండియాకి ఎన్టీఆర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన విశేషాలు తెగ వైరల్ అవుతున్నాయి. 'సినిమా రంగానికి సంబంధించి సౌత్, నార్త్ అన్న తేడా లేదు. ఇది ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ. 'ప్రేక్షకులకి నచ్చేలా సినిమా తీయగలిగితే భాష అనేది అడ్డంకి కాదు. హిట్ అవ్వడాని ప్రత్యేక ఫార్ములా అవసరం లేదు' అని రాజమౌళి ఓ సందర్భంలో చెప్పారు. బలమైన స్క్రిప్ట్, కథ ఉండటం వల్లే నేను 'వార్ 2' చేయడానికి అంగీకరించాను. హృతిక్ రోషన్‌తో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉంది. నేను జీవితంలో ఏదీ ప్లాన్ చేసుకోను. వచ్చిన అవకాశాలను నిజాయతీగా వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడమే నా విజయ రహస్యం' అని చెప్పుకొచ్చారు జూనియర్ ఎన్టీఆర్.

# 'ఖైదీ 2' అప్‌డేట్ ఇచ్చిన లోకేష్ కనగరాజ్..

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'ఖైదీ' ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా 'ఖైదీ 2'పై స్పందించిన లోకేష్, స్క్రిప్ట్ ఇప్పటికే రెడీ అయిందని వెల్లడించాడు. దాదాపు 30-35 పేజీల స్ట్రాంగ్ స్క్రీన్‌ప్లే రెడీగా ఉందనీ, కథపై తాను ఎగ్జైటెడ్‌గా ఉన్నానని చెప్పాడు. ప్రస్తుతం 'కూలీ' పూర్తైన తర్వాతే 'ఖైదీ 2' షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈసారి ఖైదీ రిటర్న్ మరింత మాస్, మరింత ఎమోషనల్‌గా ఉంటుందని హింట్ ఇచ్చాడు. మొదటి పార్ట్‌లో యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఢిల్లీ పాత్ర, ఈసారి మరింత బలంగా తిరిగి వస్తుందన్న ఆసక్తి పెరిగింది. కోలీవుడ్‌లో ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్‌గా మారిపోయాడు లోకేష్ కనగరాజ్ . ఆయనతో సినిమాలు తీసేందుకు స్టార్ హీరోలు క్యూ కడుతున్నారు. మాస్టర్, ఖైదీ, విక్రమ్, లియో... చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్.. తాజాగా సూపర్‌స్టార్ రజినీకాంత్‌తో 'కూలీ' చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ మూవీలో అక్కినేని నాగార్జున శ్రుతిహాసన్, ఉపేంద్ర, అమీర్‌ఖాన్, సత్యరాజ్ కీలకపాత్రల్లో నటించారు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. లోకేష్ సినిమాల్లో ప్రత్యేకంగా ఉండే సినిమాటిక్ యూనివర్స్. ఒక సినిమాలో కనిపించిన పాత్ర మరో సినిమాలో ఎంట్రీ ఇవ్వడమే దీని ప్రత్యేకత. సౌత్‌లో ఈ సంప్రదాయానికి బీజం వేసింది లోకేషే. 'కూలీ' తర్వాత లోకేష్ కనగరాజ్ కార్తితో ' ఖైదీ 2 ' తీయనున్నాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'ఖైదీ' మూవీ ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఈ మూవీకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడొస్తుందా అని అందరూఎదురుచూస్తున్నారు. సీక్వెల్‌లో కార్తి పాత్ర ఎలా ఉండబోతుంది, సినిమాటిక్ యూనివర్స్ కింద ఇందులో ఏ పాత్రలు ఎంట్రీ ఇవ్వనున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ చిత్రం గురించి లోకేష్ కనగరాజ్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. "ఖైదీ 2' స్క్రిప్ట్ రాయడం ఇప్పటికే పూర్తయింది. 30-35 పేజీల స్క్రీన్‌ప్లే రెడీగా ఉంది. స్టోరీ చాలా బాగా వచ్చింది. ఎప్పుడెప్పుడు సెట్స్ మీదికి వెళ్తుందా అని నేను కూడా ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. ఈసారికి ఖైదీ రిటర్న్ మరింత మాస్‌గా, ఎమోషనల్‌గా ఉండబోతోంది' అని చెప్పుకొచ్చాడు లోకేష్ కనగరాజ్. 'ఖైదీ' మూవీలో కార్తి పోషించిన ఢిల్లీ పాత్రని ప్రేక్షకులు అంత త్వరగా మరిచిపోరు. అతడి యాక్టింగ్, యాక్షన్ సీక్వెన్స్, బీజీఎం నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయి. తమిళంలోనే కాదు తెలుగులోనూ ఈ చిత్రం హిట్ అయింది. ఇప్పుడు 'ఖైదీ 2'పై లోకేష్ చేసిన కామెంట్స్ ఆ మూవీపై అప్పుడు హైప్ క్రియేట్ చేస్తోంది

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,